కర్నూలు | నంద్యాల
వార్త
20 జూలై, 2024 శనివారం పేజీలు 4

శాంతిభద్రతలపై పటిష్ట నిఘా ..

: కర్నూలు రేంజ్ నూతన డిఐజిగా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ కోయ ప్రవీణ్

కర్నూలు,జూలై 19,ప్రభాతవార్త :
శాంతిభద్రతలపై పటిష్ట నిఘా ఉంచుతామని కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం కర్నూలు రేంజ్ డిఐజి కార్యాలయంలో కర్నూలు రేంజ్ డిఐజిగా డాక్టర్ కోయ ప్రవీణ్ పదవీ బాధ్యతలు చేపట్టారు. ముందుగా ఎఆర్ పోలీసు సిబ్బందిచే డిఐజి గౌరవ వందనం స్వీకరించారు. పురోహితులు డిఐజికి ఆశీస్సులు అందజేశారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... కర్నూలు రేంజ్ డిఐజిగా రాయలసీమకు రావడం ఇదే మొదటిసారి అన్నారు. శాంతి భద్రతల పరిరక్షణ నిర్వహణకు కర్నూలు రేంజ్ పరిధిలోని 4 (కర్నూలు, నంద్యాల, కడప, అన్నమయ్య) జిల్లాల పోలీసులతో సమన్వయం చేసుకుంటూ ఒక టీమ్ వర్క్‌గా పని చేస్తాము. ప్రశాంత వాతావరణం కు అన్ని రకాల చర్యలు తీసుకుంటాము. ప్రజలకు ఏల్లప్పుడూ అందుబాటులో ఉంటాము.

డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపియస్ గురించి.... 2009 ఐపియస్ బ్యాచ్ కు చెందిన వారు. చదువు : ఎం.బి.బిఎస్ , కాకినాడ రంగరాయ మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్ 2004 లో పూర్తి చేశారు. 2009 లో సివిల్స్ రాసి ఐపియస్ కు ఎంపికయ్యారు. స్వగ్రామం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, పశ్చిమ గోదావరి జిల్లా. పోలవరం. పనిచేసిన ప్రాంతాలు.. ఎఎస్పీగా.. అసాల్ట్ కమాండర్ గ్రేహౌండ్స్, ఖాజీ పేట , పార్వతీపురం, వరంగల్, విజయనగరం ఓఎస్డీగా, చేశారు. ఎస్పీగా.. విశాఖపట్నం రూరల్, డిసిపి లా అండ్ ఆర్డర్ విజయవాడ సిటి, సీ పోర్టు డైరెక్టర్ కాకినాడ, ప్రకాశం జిల్లా, గుంతకల్ రైల్వే, పోలీసు ట్రాన్స్ పోర్టు ఆర్గనైజేషన్, 16 బెటాలియన్ కమాండెంట్ విశాఖ పట్నం , ఆక్టోపస్ , పోలీసు ట్రాన్స్ ఆర్గనైజేషన్ లలో ఎస్పీగా పని చేశారు. ఇటీవల జరిగిన రాష్ట్ర సాధారణ ఐపియస్‌ల బదిలీలలో భాగంగా గ్రేహౌండ్స్‌లో డిఐజిగా పని చేస్తూ బదిలీ పై కర్నూలు రేంజ్ డిఐజి గా డాక్టర్ కోయ ప్రవీణ్ కర్నూలుకు రావడం జరిగింది. కర్నూలు రేంజ్ డిఐజిని మర్యాదపూర్వకంగా కర్నూలు జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ , నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా , కడప జిల్లా ఎస్పీ వి. హర్ష వర్ధన్ రాజు , అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యా సాగర్ నాయుడు , సదరన్ రీజియన్ హోంగార్డు కమాండెంట్ మహేష్ కుమార్ , అడిషనల్ ఎస్పీలు, డిఎస్పీలు, సిఐలు కలిశారు.

వాడీవేడిగా జిల్లా పరిషత్..
సర్వసభ్య సమావేశం..!

- తాగునీటి సమస్యపై గరం..గరం..
- చెంతనే నీరున్నా..తప్పని తాగునీటికి కష్టాలు..
- గత ప్రభుత్వ అవినీతి ఆధారాలతో చూపుతాం..
- గత ప్రభుత్వ పాలనపై ధ్వజమెత్తిన మంత్రులు,ఎమ్మెల్యేలు

కర్నూలు రూరల్,జూలై 19,ప్రభాతవార్త
చెంతనే నీరున్నా జిల్లా ప్రజలకు తాగునీటి కష్టాలు,తిప్పలు తప్పడం లేదని,వర్షాకాలంలోనే వారానికి ఒకసారి తాగునీరు సరఫరా అవుతున్నాయంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చని,తాగునీటి సమస్యతో ప్రజలు విసిగిపోయారని ప్రజాప్రతినిధులు జడ్పి సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తొలిసారిగా ఉమ్మడి కర్నూలు జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం జడ్పి సమావేశ భవన్‌లో జడ్పి చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి అధ్యక్షతన శుక్రవారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా రాష్ట్ర మంత్రులు ఎన్ఎండి ఫరూక్,బిసి జనార్థన్‌రెడ్డి,టిజి భరత్‌లు హాజరయ్యారు. ఈ సమావేశం ఉదయం 11గంటలకు నిర్వహించాలి కానీ మంత్రులు ఫరూక్,బిసి జనార్థన్‌రెడ్డిలు ముచ్చుమర్రికి పార్టీ కార్యక్రమంపై వెళ్లి బాలిక కుటుంబాన్ని పరామర్శించడానికి వెళ్లి రావడంతో 40ని॥లు ఆలస్యంగా ప్రారంభిం చారు. దీనికి మంత్రి బిసి జనార్థన్‌రెడ్డి మాట్లా డుతూ సమావేశానికి ఆలస్యంగా వచ్చినందుకు ప్రతిఒక్కరు క్షమించాలని కోరారు. ఈ సమావేశంలో కర్నూలు,నంద్యాల ఎంపిలు బస్తిపాటి నాగరాజు, బైరెడ్డి శబరి....

2లో

వాసంతి కుటుంబాన్ని .. రాష్ట్రప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుంది

: వాసంతి తల్లిదండ్రులు ఇద్దరు పిల్లలను చూస్తే హృదయం కలిసివేస్తుంది
: సిఎం అలోచనలోవుంది.. బాధిత కుటుంబాన్ని అన్నివిధాల ఆదుకుంటాం
: వాసంతిని లైంగికంగా దాడీ.. హత్యచేసి ఆచూకిలేకుండా చేయడం దుర్మార్గం
: ఈసంఘటన వెనక ఎంతటి పెద్దవారి హస్తం ఉన్నా వదిలిపెట్టే ప్రశక్తిలేదు
- ఎపి రోడ్లభవనాల శాఖ మంత్రి బిసి జనార్థనరెడ్డి

పగిడ్యాల, జూలై 19,ప్రభాతవార్త :
వాసంతి కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటామనీ సిఎం నారా చంద్రబాబు నాయుడు అలోచలో వుందనీ రోడ్డు భవనాల శాఖమంత్రి బిసి.జనార్థనరెడ్డి అన్నారు. నంద్యాల జిల్లా పగిడ్యాల మండలం కొత్త ముచ్చుమర్రి పరిధిలోని కొత్త ఎల్లాల గ్రామానికి చెందిన వాసంతి (9)అదుకోవడానికి 7వతేదీన పాత ముచ్చుమర్రి పొర్కుకు వెళ్లిన వాసంతిని ఆదేగ్రామానికి చెందిని ముగ్గురు మైనర్ బాలురు లైంగికంగా దాడీ చేసి హత్యచేసి శవం ఆచూకి లేకుండా చేసిన సంఘటన రాష్ట్రంలో సంచలనం సృష్టించింది. ఈ హృదయ విధారకమైన సంఘటన రాష్ట్రప్రజలను కలివేసింది. నంద్యాల జిల్లా పగిడ్యాల మండలం కొత్తముచ్చుమర్రి పరిధిలోని కొత్త ఎల్లాల గ్రామంలో నివాసం వుంటున్న వాసంతి కుటుంబసభ్యులను శుక్రవారం రోడ్డు భవనాల శాఖమంత్రి బిసి. జనార్థన రెడ్డి, న్యాయశాఖమంత్రి ఎన్ఎండి ఫరూఖ్‌లు పరమార్శించారు. వాసంతి తల్లి సుజాత ఏడుస్తూ పాప పోయి 13రోజులు అయిందిసార్ పాప ఆచూకి ఇంతవరకు లేదు సార్ మా పాపకావాలి సార్ అనీ కన్నీటి పర్యంతమయ్యారు. ధైర్యంగా వుండడమ్మా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పారు. ప్రభుత్వం అన్నివిధాల అదుకుంటుందన్నారు. నంద్యాల ఎంపి డాక్టర్ బైరెడ్డి శబరి వాసంతి తల్లిని ఓదార్చారు ధైర్యంగా వుండమనీ నేను ఉన్నాననీ చెప్పారు. వాసంతి తల్లిదండ్రులు సంగెం మద్దిలేటి,సంగెం సుజాతకు రూ.10లక్షల చెక్కు నుఅందజేశారు. ఈసందర్భంగా మంత్రి బిసి.జనార్థనరెడ్డి మాట్లాడుతూ వాసంతి తల్లిదండ్రుల ఆవేదన ఇద్దరు పిల్లను చూస్తుంటే హృదయం కలివేసిందన్నారు. ఏమిటి ఈ సమాజంలో చిన్న పిల్లలపై ఈవిధంగా జరుగుతుందనీ,జరిగిన విధానమే కాకుండా వాసంతి శవాన్ని లేకుండా తల్లిదండ్రులు కడచూపుకూడా లేకుండా చేయడం దుర్మార్గమన్నారు. దీని వెనక ఎంత పెద్దవారు ఉన్నావదిలిపెట్టే ప్రశక్తిలేదన్నారు. కొత్తగా వచ్చిన జిల్లా కలెక్టర్ రాజకుమారి, జిల్లా ఎస్పీ ఆదిరాజ్ సింగ్ రాణా కొత్తగా వచ్చారు తాము న్యాయం చేస్తామన్నారు. వాసంతి బాడీకోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయనీ ఇక్కడ జరిగింది ఏమిటంటే చుట్టూ పక్కన ముచ్చుమర్రి ఎత్తిపోతల పథక ం కాలువ, రిజర్వాయర్ ఇవి వుండటంవల్ల వాటిలో శవం వేసినందున గాలింపు చర్యలు కొనసాగుతున్నాయనీ పోలీసులు ఎన్నో కష్టాలు పడుతున్నారనీ శవం ఆచూకి దొరకలేదనీ గాలింపు చర్యలు కొనసాగుతాయన్నారు. బాధిత కుటుంబాన్ని ఆదుకుని భవిషత్తులో వారి పిల్లలను చదువుకు గానీ కుటుంబానికి సహకారాలు అందించేందుకు జిల్లా కలెక్టర్ రాజకుమారికి ప్రభుత్వం నుండి ఆదేశాలు వచ్చాయనీ వాటి ప్రకారం వారికి న్యాయం జరుగుతుందన్నారు. మంత్రులు గ్రామానికి రాలేదనీ పత్రికల్లో వార్తలు వచ్చాయనీ అయితే నిత్యం జిల్లా కలెక్టర్ , జిల్లా ఎస్పీతో మాట్లాడుతూ ఏమిజరుగుతుందీ తుందనీ పరిశీలిస్తూ రివ్యూచేఉస్తన్నామన్నారు. ఈ సంఘటన జరగడం చాలా బాధకరమనీ అన్నివిధాల బాధిత కుటుంబానికి అదుకోవడంతో పాటు అండగావుంటామన్నారు. సిఎం చంద్రబాబు నాయుడు బాధితకుటుంబానకి సందేశం ఇచ్చారనీ వారికి సందేశాన్ని చెప్పడం జరిగిందన్నారు. బాధిత కుటుంబానికి న్యాయం చేస్తామనీ మంత్రి బిసి. జనార్థనరెడ్డి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో న్యాయ శాఖమంత్రి ఎన్ఎండి ఫరూఖ్, ఎంపి డాక్టర్ బైరెడ్డి శబరి, ఎంఎల్‌ఏ జయసూర్య, మాజీ ఎంఎల్‌ఏ బైరెడ్డి రాజశేఖరెడ్డి, జిల్లా కలెక్టర్ రాజకుమారి, జిల్లా ఎస్పీ ఆదిరాజ్‌సింగ్ రాణా డిఎస్పీ శ్రీనివాసరావు, ఆర్డీఓ దాసు, పోలీసు అధికారులు, జిల్లా స్థాయి అధికారులు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

పాములపాడు మండలంలో కుండపోత వర్షం..!

- 62.2 మి.మి. వర్షపాతం నమోదు
- మొక్కజొన్న పంటల్లోకి వర్షపునీరు

పాములపాడు, జూలై 19, ప్రభాతవార్తః బంగాళఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో గురువారం సాయంత్రం నుంచి శుక్రవారం రాత్రి వరకు పాములపాడు మండలంలో కుండపోత వర్షం కురిసింది. మండలంలో 62.2 మి.మి. వర్షపాతం నమోదు అయింది. చెలిమిల్ల శుద్దవాగు, జూటూరు ఊటవాగు, వేంపెంట గుండల వాగు, ఇస్కాల సమీపంలోని భవనాశి వాగులు భారీవర్షంతో ఉప్పొంగి ప్రవహించాయి. ఖరీప్ సీజన్‌లో సాగుచేసిన మొక్కజొన్న పంటలోకి వర్షపునీరు చేరడంతో రైతులు అందోళన చెందుతున్నారు. గత రెండు రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ప్రజలు తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారు. వాగులు, వంకలు, ఉప్పొంగి ప్రవహించడంతో సమీప పంట పొలాల్లోకి వర్షపు నీరు చేరింది. ఇలా ఉండగా మరో రెండు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉండడంతో ప్రజలు బయటకు వెళ్లెందుకు కూడ లేకుండ పోయింది.

శ్రీశైలం జలాశయంకు.. నీటిచేరికలు..!

శ్రీశైలంప్రాజెక్టు,జులై19,ప్రభాతావార్త
శ్రీశైలం జలాశయంకు ఎగువ పరివహక ప్రాంతాల నుండి నీటిచేరికలు ప్రారంభమైయాయి.ఈ సందర్భంగా రిజర్వయర్ జలకళను సంతరించుకుంది.ముందుగా సాగర్ అయకట్టుకు నీటి అవసరాల నిమిత్తం శ్రీశైలం కుడి,ఎడమగట్టు జలవిధ్యుత్ కే ంద్రాల నుండి జేన్‌కో అధికారులు నీటిని విడుదల చేయడం జరిగింది.ఈక్రమంలోనే శుక్రవారం 3 గంటల సమయానికి శ్రీశైలంకు ఎగువన ఉన్నా జూరాల ప్రాజెక్టు ద్వారా విధ్యుత్ ఉత్పత్తి అనంతరం 32,673 క్యూసేక్యుల నీరు ఇన్‌ప్లోగా శ్రీశైలం డ్యాంకు వచ్చిచేరుతుంది.అదే విధంగా శ్రీశైలం ఎడమగట్టు జలవిధ్యుత్ కే ంద్రంలో ఉత్పత్తి అనంతరం దిగువ సాగర్‌కు 7,063 క్యూసేక్యుల నీరు విడుదల చేయడం జరుగుతుంది.కాగా శుక్రవారం సాయంత్రం 3గంటల సమయానికి డ్యాం నీటిమట్టం 807.90 అడుగులుగా ఉండగా నీటినిల్వ సామార్థ్యం 33.1089 టియంసిలుగా నమోదు అయింది.

మండలంలో జోరు వానలు

కొత్తపల్లి, జూలై 19, ప్రభాతవార్తః
అల్పపీడనం కారణంగా గత మూడు రోజులుగా మండలంలో జోరుగా వానలు కురుస్తున్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో గురువారం నుండి వర్షాలు కురుస్తూనే ఉన్నాయి. మండలంలోని ఎర్రమఠం, గుమ్మడాపురం, ముసలిమడుగు, శివపురం, కొక్కెరంచ, గోకవరం, దుద్యాల, నందికుంట, ఎదురుపాడు, గువ్వలకుంట్ల గ్రామాలతో పాటు కొత్తపల్లి మండల కేంద్రంలో 20.03మి.మి. వర్షపాతం నమోదు అయింది. దీంతో పంట పొలాల్లో వర్షపు నీరు నిలిచింది.మొక్కజొన్న,పత్తి, సోయాచిక్కుడు పంటలు ఈజోరు వానకు ఎక్కడ దిబ్బతింటాయోనని రైతులు అదోళన... ఇలాగే ఇంకా వర్షంకురిస్తే రైతన్నలకు ఎటుచూసినానష్టమే తప్ప లాభం లేకుండా పోయింది.

సంగమేశ్వరం చేరిన కృష్ణాజలాలు

కొత్తపల్లి, జూలై 19, ప్రభాతవార్తః
ఎగువన కురుస్తున్న బారీ వర్షాల వల్ల ఎగువ నుండి శ్రీశైలం జలాశయానికి వరదజలాలు చేరడంతో సంగమేశ్వరానికి కృష్ణాజలాలు చేరాయి. శుక్రవారం భీమలింగం ప్రదేశంలో సంతరించుకున్న జఠకళ సంగమేశ్వరం కృష్ణాజలాలు పెరుగుతుండడంతో కొన్ని రోజులు మాత్రమే సంగమేశ్వరుని దర్శనభాగ్యముంటుందని సంగమేశ్వర ఆలయ పురోహితులు తెలకపల్లి రఘురామశర్మ తెలిపారు.

పేదలకు నివాసం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

- జగన్నాధగట్టుపై 1.38 కోట్లతో మహిళా మార్ట్‌కు శంఖుస్థాపన : మంత్రి టీజీ భరత్

కర్నూలు, జూలై 19, ప్రభాతవార్తః
పేదల కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్మించిన టీడ్కో ఇళ్లు అన్ని మౌలిక సదుపాయాలు కల్పించి పేదలకు అందజేస్తామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్‌ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ తెలిపారు. పేదలకు నివాసం కల్పించాలన్న ఉద్దేశంతోనే గతంలో టిడిపి ప్రభుత్వం టీడ్కో గృహాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. శుక్రవారం నగర శివారులోని జగన్నాధ గట్టుపై కర్నూలు నగర పాలక సంస్థ పిఎంఏవై (అర్బన్) టీడ్కో కాలనీ నందు రూ.1.38 కోట్లతో నిర్మించనున్న మహిళ మార్ట్ నిర్మాణానికి మంత్రి టీజీ శంఖుస్థాపన చేశారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ పేదలకు నివాసాలు కల్పించాలన్న ఉద్దేశంతో రాష్ట్ర వ్యాప్తంగా టీడ్కో గృహాలు నిర్మాణాలు చేపట్టిం దన్నారు. అయితే తరువాత వచ్చిన ప్రభుత్వం మిగిలిన నిర్మాణం పూర్తిచేయలేదన్నారు. కేవలం చంద్రబాబు నాయుడుకు మంచి పేరు వస్తుందన్న ఉద్దేశంతో టీడ్కో ఇళ్ళను పట్టించుకోలేదన్నారు. గత ప్రభుత్వం రంగులు వేయడం తప్ప ఏమి చేయలేదన్నారు. టీడ్కో గృహాల కోసం లబ్ధిదారులు ఎన్నో ఆశలతో ఎదురుచుస్తుంద న్నారు. చివరి దశలో ఉన్న ఈగృహాలను త్వరలో అన్నిమౌలిక వసతులతో పూర్తిచేయడం జరుగుతుందన్నారు. ఎన్నికల సమయంలో ఇంటింటి పర్యటన చేపట్టినప్పుడు చాల మంది లబ్ధిదారులు టీడ్కో గృహాల విషయంలో చాల సమస్యలు తనకు తెలిపారన్నారు. వీటన్నింటిని తప్పక పరిష్కరిస్తామని మంత్రి భరోసా ఇచ్చారు. మహిళా మార్ట్ ద్వారా టీడ్కో నివాసితులకు రీజనబుల్ ధరలకు సరుకులు లభ్యమయ్యేల చర్యలు తీసుకుంటామన్నారు. ఎంపీ బస్తిపాటి నాగరాజు మాట్లాడుతూ మన రాష్ట్ర ప్రభుత్వం కర్నూలు నగరానికి తలమానికంలా ఈగృహాలను ఏర్పాటు చేసిన ఘనత మన ముఖ్యమంత్రిదే అన్నారు. ముఖ్యమంత్రి మహిళా పక్షపాతి అని ఈరోజు మహిళల కొరకు మార్టులను ఏర్పాటు చేస్తున్నారని అందులో భాగంగా ఇందులో మహిళామార్టుకు శంఖుస్థాపన జరిగిందన్నారు. జిల్లా కలెక్టరు రంజిత్ బాషా మాట్లాడుతూ ఈ గృహాలలో ప్రస్తుతం 50 కుటుంబాలు నివాసం ఉన్నాయని వీరికి మౌలిక వసతులు కల్పించామని గృహాలలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు, ప్రస్తుతం నీటి సౌకర్యాలు కల్పించామన్నారు. నివాసితుల కొరకు త్వరలో మహిళా మార్టును కూడ ఏర్పాటు చేయబోతున్నామన్నారు. పాణ్యం ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి మాట్లాడుతూ మన రాష్ట్ర ప్రభుత్వం ఈగృహాలకు అన్నిమౌలిక వసతులను ఏర్పాటు చేసి లబ్ధిదారులకు త్వరలో అందించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. మన ప్రభుత్వం మహిళా పక్షపాతి అని ఇందుకు ఉదాహరణ ఒర్వకల్లులోని మహిళలే అని ఎమ్మెల్యే అన్నారు. ఒర్వకల్లులోని మహిళా గ్రూపు జిల్లాలో, రాష్ట్రాలలోనే కాకుండా విదేశాల్లో కూడ గుర్తింపు తెచ్చారన్నారు. కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి మాట్లాడుతూ ప్రభుత్వం ఈగృహాలను సర్వసుందరంగా తీర్చిదిద్ది మౌలిక వసతులు కల్పించి లబ్ధిదారులకు ఇవ్వనున్నారని తెలిపారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కమిషనరు భార్గవ్ తేజ, ఏపీ టీడ్కో ఎస్ఈ రాజశేఖర్, డిఈలు హరికృష్ణ, రవికుమార్ గుప్తా, పవన్‌కుమార్, ఏఈలు కౌశియా, వి నాయక్, మహిళా మండలి అధ్యక్షురాలు ముంతాజ్ గౌసియా తదితరులు పాల్గొన్నారు.

సిఐడి విచారణకు.. నేనుసిద్ధం..!

- గుమ్మనూరు జయరాం దమ్ముంటే ఇక్కడ పోటీచెయ్
- కార్యకర్తలపై దాడులు చేస్తే సహించేది లేదు : ఎంఎల్‌ఏ బాలనాగిరెడ్డి

మంత్రాలయం,జూలై 19,ప్రభాతవార్త:
టిడిపి నాయకులు కోరినట్టు తాను సిఐడి విచారణకు సిద్దంగా ఉన్నానని,ఒకప్పుడు రైలులో రేగిపండ్ల వ్యాపారం చేసిన వారుకూడా నన్ను విమర్శిస్తున్నారని ఎంఎల్‌ఏ వై.బాలనాగిరెడ్డి అన్నారు.శుక్రవారం మండల పరిధిలోని రాంపురం గ్రామంలోని శ్రీ రామలింగేశ్వరస్వామి కళ్యాణ మండపంలో మండలంలోని అన్ని గ్రామాల వైసిపి నాయకులు,కార్యకర్తలకు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఎంఎల్‌ఏమాట్లాడుతూ ప్రతిపక్షం మనకేమీ కొత్తకాదన్నారు.నాయకులు,కార్యకర్తలు ధైర్యంగా ఉండాలన్నారు.ఏ సమస్య వచ్చినా తనకు ఫోన్ చేయాలన్నారు. కార్యకర్తలు, నాయకులపై దాడులుచేస్తే సహించేది లేదన్నారు.రాష్ట్రంమొత్తం ఎన్నికల్లో టిడిపి గాలిపీస్తే మంత్రాలయం నియోజకవర్గంలో మాత్రం ప్రజల ఆశీస్సులతో నాలుగవసారి ఎంఎల్‌ఏగా జయకేతనం ఎగురవేశామన్నారు.జీవితాంతం నియోజకవర్గ ప్రజలకు బుణపడి ఉంటామన్నారు.వైసిపి అధికారంలో ఉన్న సమయంలో టిడిపి నాయకులపై ఎక్కడా దాడులు చేయలేదన్నారు. ప్రస్తుతం టిడిపి అధికారం చేపట్టి రెండునెలలు కాకముందే డీలర్లు, ఎఫ్ఏలు, అంగన్‌వాడి, ఆశావర్కర్లు,బుక్ కీపర్లను టార్గెట్‌చేసి తొలగించే ందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు తనకు తెలిసిందన్నారు.నేను ఉన్నంతవరకు రెగ్యులర్ డీలర్లు ఎవరూ భయపడాలి ్న అవసరం లేదన్నారు.అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు చేపట్టేందుకు అడ్వకేట్ గురురాజారావును నియమించామన్నారు.టిడిపి ఎంఎల్‌ఏ గుమ్మనూరు జయరాం గుంతకల్,ఆదోనిలోని మాజీ ఎంఎల్‌ఏలను ఓడించామని మంత్రాలయం ఒక్కరు మాత్రమే మిగిలిపోయారని చెబుతున్నారని ఇప్పటికైనా మించిందిలేదు 2029లో నీకు దమ్ముధైర్యం ఉంటే మంత్రాలయంలో నాపై పోటీచేయాలన్నారు.నా నియోజకవర్గ ప్రజల నాకు ఉన్నంతవరకు నీ తాటాకు చప్పుళ్ళకు భయపడేదిలేదన్నారు.కోసిగి ముత్తురెడ్డి 2004లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే నీలాగా ఊరువదిలి వెళ్ళిపోలేదన్నారు.ఈ కార్యక్రమమంలో వైసిపి సీనియర్ నాయకులు సీతారామిరెడ్డి,మండల అధ్యక్షులు భీంరెడ్డి,ఇంఛార్జ్ విశ్వనాథ్‌రెడ్డి, కల్లుదేవకుంట రఘునాథ్‌రెడ్డి,మాధవరం రాజశేఖర్‌రెడ్డి ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఆటోనగర్ ఏర్పాటుకు సహకారం అందించాలి

- పరిశ్రమల శాఖ మంత్రి టిజి భరత్‌ను కలిసిన ఎమ్మెల్యే

ఆదోని,జూలై 19,ప్రభాతవార్త
పట్టణంలో ఆటోనగర్ ఏర్పాటుకు సహకారం అందించాలని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి మంత్రి టిజీ భరత్‌ను కోరారు. శుక్రవారం కర్నూలులో జిల్లా పరిషత్ సమావేశం అనంతరం ఎమ్మెల్యే పార్థసారథి రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టిజీ భరత్‌ను మర్యాద పూర్వకంగా కలిసి ఆదోని పట్టణంలో ఆటోనగర్ ఆవశ్యకత గురించి వివరించారు. పట్టణంలో సుమారు 1000మంది వాహనాలను మరమత్తులు చేసే కార్మికులు ఉన్నారని వారి తక్షణ అవసరం కోసం ప్రభుత్వం పెద్దమీర వేయాల్సిన ఆవశ్యకత ఉందని మంత్రి టిజీ భరత్ దృష్టికి తీసుకెళ్లారు. ఆటోనగర్ ఏర్పాటు కొరకు పట్టణంలో స్థల సేకరణ చేసి వారి సంక్షేమానికి పాటుపడాలని కోరారు.

డి.ఐ.జి.ని కలిసిన ఎమ్మెల్యే గిత్తా జయసూర్య



నందికొట్కూర్, జూలై 19, ప్రభాతవార్త: ఇటీవలే పదవి భాధ్యతలు చేపట్టిన కర్నూలు రేంజ్ డి.ఐ.జి.ప్రవీణ్ ను నందికొట్కూరు నియోజకవర్గం శాసనస భ్యులు గిత్తా జయసూర్య శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పలుచాని మహేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

మా వాసంతి పాపపోయి 13రోజులు అయింది సార్

: మంత్రుల ముందు కన్నీటి పర్యంతమైన వాసంతి తల్లి
: ధైర్యంగా వుండమ్మా ... ప్రభుత్వం ఆదుకుంటుంది
: వాసంతి తల్లిని ఓదార్చిన ఎంపి డాక్టర్ బైరెడ్డి శబరి

పగిడ్యాల, జూలై 19, ప్రభాతవార్త : మా వాసంతి పాపపోయి 13రోజులు అవుంది సార్.. వాసంతి మాకు పాపకావాలి సార్ .. అనీ కన్నీటి పర్యంతమైన వాసంతి తల్లి సంగెం సుజాత అవేధనఅమె హృదయవిదారకరమైన సంఘటన పలువురిని కంటతడి పెట్టించాయి. మంత్రులు బిసి.జనార్థనరెడ్డి, ఎన్ఎండి ఫరూఖ్ సహితం సంఘటనపై విచారం వ్యక్తం చేశారు. తన మనసును కలిచివేసిందనీ రోడ్డుభనాల శాఖమంత్రి బిజి.జనార్థనరెడ్డి పేర్కొన్నారు. నంద్యాల జిల్లా పగిడ్యాల మండలం కొత్తముచ్చుమర్రి పరిధిలోని కొత్త ఎల్లాల గ్రామానికి చెందిన వాసంతి తల్లిద ండ్రులైన మద్దిలేటి, సుజానను మంత్రులు శుక్రవారం పరమార్శించారు.వర్షాని సహితం లెక్కచేయకుండా గొడుగుల సహాయంతో వాసంతి ఇంటికి వెళ్లివారి ఆర్థిక జీవనస్థితిగతలు పరిశీలించారు.మీకు కావలసిన సహాయసహకారాలు అందిస్తామనీధైర్యంగా వుండమ్మా ప్రభుత్వం మీకు అండగావుంటుందనీ మంత్రులు ఎంత చెప్పినా వాసంతి తల్లి సుజాత కన్నీరు ఆగలేదు. ఎంపి డాక్టర్ బైరెడ్డి శబరి ఓదార్చారు. నేను మీకు అండగావుంటాను శవం ఆచూకి లభించేంతవరకు ఉంటానని ఎంపి డాక్టర్ బైరెడ్డి శబరి చెప్పారు. మాజీ ఎంఎల్‌ఏ బైరెడ్డి రాజశేఖరెడ్డి కూడాను బాధిత కుటుంబాన్ని ఓదార్చి ధైర్యంగా వుండండనీ తెలిపారు. మంత్రులు బాధిత కుంటుంబానికి రూ. 10లక్షల చెక్కు అందజేశారు.

టిడిపి ప్రభుత్వం ఏర్పడిన 50రోజులకే రాష్ట్రంలో హత్యారాజకీయాలు ఎక్కువయ్యాయి..!

- కాంగ్రెస్ పార్టీ ఎస్ సెల్ చైర్మన్ సాకె శంకరయ్య

ఆదోని రూరల్,జూలై 19,ప్రభాతవార్త

టిడిపి ప్రభుత్వం ఏర్పడిన 50రోజులకే రాష్ట్రంలో హత్యారాజకీయాలు ఎక్కువయ్యాయని కాంగ్రెస్ పార్టీ ఎస్ సెల్ చైర్మన్ సాకె శంకరయ్య మండిపడ్డారు. ఈ నెల 12న నాగనాథనహళ్లి గ్రామంలో దళిత మహిళ గుండమ్మను హత్య చేయడంపై కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండించింది. ఈ ఘటనపై రాష్ట్ర అధ్యక్షులు షర్మిల చాలా సీరియస్‌గా ఉండడంతో ఆమె సూచన మేరకు శుక్రవారం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎస్‌సి సెల్ చైర్మన్ సాకె శంకర్,జిల్లా అధ్యక్షులు బాబురావు,మాజీ మంత్రి మారెప్ప, నియోజకవర్గంలోని నాయకులు భాదిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా సాకె శంకర్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఎస్‌సిలపై దాడులు ఎక్కువగా జరిగాయన్నారు. అయితే టిడిపి ప్రభుత్వం ఏర్పాటైన 50రోజులకే రాష్ట్రంలో హత్య రాజకీయాలు ఎక్కువయ్యాయన్నారు. గుండమ్మ కుటుంబంపై అగ్రవర్ణ వ్యక్తులు దాడి చేస్తే ఇప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. నియోజకవర్గ ఎమ్మెల్యే ఇప్పటికీ భాదిత కుటుంబం ఇంటిని సందర్శించలేదని విచారం వ్యక్తం చేశారు. జిల్లా అధ్యక్షులు బాబురావు మాట్లాడుతూ గుండమ్మ తనకు గత 20సం॥లుగా పరిచయమని ఆమెను అగ్రవర్ణ వ్యక్తులు హత్య చేయడం ఎంతో భాద కలిగించిందని ఆవేదన వ్యక్తం చేశారు. పొలం తగాదాలు పెద్దల సమక్షంలో మాట్లాడితే సరిపోయేదాన్ని ఇలా హత్యలు చేసేదాక రావడం తగదన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు భాదిత కుటుంబాన్ని కలిసి వారికి ప్రభుత్వంచే రావాల్సిన నష్ట పరిహారాన్ని సత్వరమే మంజూరయ్యేలా చేయాలని డిమాండ్ చేశారు. గుండమ్మ కొడుకుకు ప్రభుత్వ ఉద్యోగం,ఐదెకరాల పొలం,ఇల్లు,రూ.50లక్షలు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తక్షణ చర్యలు చేపట్టాలని లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర మరియు జాతీయ ఎస్‌సి,ఎస్‌టి కమీషన్‌ను కలుస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి మారెప్ప,కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రమేష్ యాదవ్,జిల్లా ఉపాధ్యక్షులు దిలీప్‌దోకా,సయ్యద్ నవీన్,అనంతరత్నం,రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మారుతిరావు,దేవిశెట్టి వీరేష్,రామకృష్ణారెడ్డి,మాణిక్ రాజు,బసవరాజు తదితరులున్నారు.

వాడీవేడిగా జిల్లా పరిషత్.. సర్వసభ్య సమావేశం..!

(మొదటి పేజీ తరువాయి) : ఉమ్మడి కర్నూలు జిల్లా టిడిపి ఎమ్మెల్యేలు గౌరుచరితరెడ్డి,కోట్ల జయసూర్య,బొగ్గుల దస్తగిరి,బివి జయనాగేశ్వరరెడ్డి,కెఈ శ్యాంబాబు,పార్థసారథి,వైసిపి ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి,కర్నూలు,నంద్యాల జిల్లాల కలెక్టర్లు రంజిత్ భాష,రాజకుమారి,జడ్‌పి సిఈఓ నాసరరెడ్డి,డిప్యూటీ స్పీకర్ సుబ్బారెడ్డి,జడ్‌పిటిసిలు,ఎంపిపిలు,జిల్లాలోని అన్ని శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జడ్‌పి చైర్మన్ అజెండా అంశాలైన వ్యవసాయం, గ్రామీణ నీటి సరఫరా,పారిశుద్యం,ఇరిగేషన్,విద్యుత్ శాఖలకు సంబంధించి ఆయా శాఖల అధికారులను నివేదిక ప్రవేశపెట్టాలని తెలిపారు. ఆయా శాఖల ప్రగతి నివేదికలను ఉన్నతాధికారులు ప్రవేశపెట్టారు. సుంకేశ్వరి గ్రామ ఘటన భాద్యత ఎవరిదని మంత్రి టిజి భరత్ అధికారులను నిలదీశారు. మంత్రాలయం మండలం సుంకేశ్వరి గ్రామంలో డయేరియా వల్ల ఒక పాప మృతిచెందిందని 84మంది ఆసుపత్రి పాలయ్యారని ఇందులో ఏం తేల్చారని మంత్రి టిజి భరత్ ఎస్‌పిని ప్రశ్నించారు. గ్రామంలో తాగునీరు,పారిశుద్యలోపం వలనే ఘటనకు కారణమని దీనికి భాద్యులు ఎవరన్నారని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకూడదని మంత్రి ఆదేశించారు. రైతు భరోసా కేంద్రాలు భవనాలు తప్ప సేవలు రైతులకు అందడం లేదని ఎమ్మెల్యే పార్థసారథి అన్నారు. ఎంపి బస్తిపాటి నాగరాజు మాట్లాడుతూ పశ్చిమ ప్రాంతం తాగునీటికి కష్టాలు పడుతుందని ఇన్ని నీళ్లు ఉన్నా తాగడానికి చుక్క నీరు లేకుండా ఉన్నాయని ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలన్నారు. అధికారుల వెంట నెలరోజులు తిరిగి ప్రజల దాహార్తిని తీరుస్తామన్నారు. చైర్మన్ పాపిరెడ్డి మాట్లాడుతూ సిడబ్ల్యుసి స్కీం కింద జిల్లా పరిషత్ పరిధిలో రూ.80కోట్ల నుండి రూ.85కోట్లు ఖర్చు అవుతుందని మనకు కేవలం రూ.25కోట్లు మాత్రమే వస్తుందని ఈ ప్రభుత్వంలో రూ.80కోట్ల నిధులు వచ్చేలా తీర్మాణం చేసి మంత్రుల ద్వారా నివేదించాలని తీర్మాణం చేశారు.

పారిశుద్ధ్యం పనులను సక్రమంగా నిర్వహించాలి

: తహశీల్దార్ మురళీ

నేలకోసిగి(కోసిగి), జూలై 19, ప్రభాతవార్త : పారిశుద్ధ్య పనులను సక్రమంగా నిర్వహించి మంచినీటిని క్లోరినేషన్ చేసి ప్రజలకు అందించాలని మండల తహశీల్దార్ మురళీ అన్నారు.. శుక్రవారం ఆయన మండల పరిధిలోని నేలకోసిగి గ్రామంలో పర్యటించారు.. నేలకోసిగి గ్రామ సర్పంచ్ పశువులహనుమంతమ్మ ఆధ్వర్యంలో గ్రామ కార్యదర్శి వినోద్‌కుమార్, విఆర్‌వో బసవరాజులతో కలసి తహశీల్దార్ మురళీ గ్రామంలోపలు వీధుల్లో పర్యటించారు.. అనంతరం గ్రామంలోని పారిశుద్ధ్య పనులను చేపట్టాలని, ముఖ్యంగా మంచినీటిని క్లోరినేషన్ చేసేందుకు గానూ బ్లీచింగ్ పౌడర్‌ను చల్లాలన్నారు..నీటిని వేడిచేసి తాగాలన్నారు.. అంతేకాక ఇళ్ల ముందు ఉండే మురికి కాలువపరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు..మలేరియా, టైఫాయిడ్ లాంటివి రాకుండా దోమలను నివారించేలా చర్యలుతీసుకోవాలని, ప్రజలకు ఆరోగ్య సిబ్బంది అందుబాటులో ఉండేలా చూసుకోవాలని కోరారు.. అనంతరం గ్రామంలోని సమస్యలనుఅడిగి తెలుసుకున్నారు.. మంచినీటి సమస్య, ఇంటింటికి కొళాయిలాంటివి తెలుసుకుని తృప్తి చెందారు.. ముఖ్యంగా ఈ వర్షాకాలంలోఅందరూ జాగ్రత్తలు పాటించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు.. ఈ కార్యక్రమంలో ఇంజనీర్ అసిస్టెంట్ వినీత్‌కుమార్,డాక్టర్, ఎఎన్‌ఎం, గ్రామ నాయకులు పశువుల లక్ష్మన్న, తదితరులు పాల్గొన్నారు..

బదిలీపై వెళ్తున్న ఇంచార్జ్ ప్రిన్సిపల్, అధ్యాపకులకు సన్మానం

హోళగుంద,జూలై 19,ప్రభాతవార్త : హోళగుందలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విధులు నిర్వహిస్తున్న ఇంచార్జ్ ప్రిన్సిపల్ డేవిడ్,ఫిజిక్స్ అధ్యాపకులు సుభాన్ భాషలను అధ్యాపక,అధ్యాపకేతర బృందం,విద్యార్థులు ఘనంగా సన్మానించారు. బదిలీపై వెళ్తున్న వారికి శాలువా,పూలమాలలు వేసి ఘనంగా సన్మానించి వారు చేసిన సేవలను కొనియాడారు. అదేవిధంగా కళాశాల నూతన ప్రిన్సిపల్‌గా భాద్యతలు చేపట్టిన ప్రవీణకు స్వాగతం పలికి పుష్పగుచ్చాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రమేష్,మల్లికార్జున,విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలి

-ఎస్‌టియు ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు

మంత్రాలయం,జూలై 19,ప్రభాతవార్త:రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగాన్ని బలోపేతం చేయాలని ఎస్‌టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.వెంకటేశ్వర్లు అన్నారు.శుక్రవారం ఆయన మండలంలోని వివిధ పాఠశాలలు సందర్శించి సభ్యత్వాలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ప్రభుత్వం తీసుకున్న అనాలోచిత నిర్ణయాలు,జీఓల వలన ప్రభుత్వ విద్యారంగం పూర్తిగా నిర్వీర్యం అయ్యేస్థితికి చేరుకుందన్నారు.కావున వెంటనే ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేయాలన్నారు.ఉన్నత పాఠశాలలో విలీనం చేసిన 3,4,5 తరగతులను ప్రాథమిక పాఠశాలల్లోనే కొనసాగించాలన్నారు.ఉన్నత పాఠశాలల్లో ఇంగ్లిష్‌తో పాటు తెలుగును సమాంతర మాధ్యమంగా కొనసాగించాలన్నారు. ఉపాధ్యాయులపై పనిభారాన్ని తగ్గించాలన్నారు.తల్లికివందనం పథకాన్ని ప్రభుత్వ పాఠశాలలకు మాత్రమే అమలు చేయాలన్నారు.1998,2008 డిఎస్‌సి ఎంటిఎస్ ఉపాధ్యాయులను రెగ్యులర్ ప్రాతిపదికన నియమించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్‌టియు నాయకులు ఎం.భాస్కర్, జె.వీరేష్,నాగభూషణం,శ్రీనివాసులు,రవీంద్రలాల్,రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

మంత్రాలయం,జూలై 19,ప్రభాతవార్త: నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయంలో ఉన్న జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఎంజి చారిటీస్ తరుపున స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు.హెచ్‌ఎం హంపయ్య చేతులమీదుగా ఈ మెటీరియల్‌ను పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భగా హెచ్‌ఎం మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులకు ఈ స్టడీ మెటీరియల్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు.విద్యార్థులు చక్కగా చదువుకొని ఉన్నతస్థానంలో ఉత్తీర్ణత సాధించాలని కోరారు.ఎంజి చారిటీస్ ముఖ్య సభ్యులైన మాచాని రమేష్‌ధని,సోమానాథ్, గంగాధర్,తారకేష్‌ధనికి ఉపాధ్యాయులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విఠోభారావు,చంద్రశేఖర్,పిఈటి నరసింహరాజు తదితరులు పాల్గొన్నారు.

శ్రీగిరిలో వైభవంగా పల్లకీ సేవ

శ్రీశైలంప్రాజెక్టు,జూలై19,ప్రభాతవార్త : లోక కల్యాణం కోస ం దేవస్థానం శు క్రవారంనాడు రాత్రి శ్రీస్వామిఅమ్మవార్లకు పల్లకీ ఉత్స వం నిర్వహించడం జరిగింది.ఈ పల్లకీ ఉత్స వం ప్రతి ఆదివారం, పౌర్ణమి మరియు మూల నక్షత్రం రోజులలో దేవస్థాన సేవగా(సర్కారి సేవగా)జరిపించబడుతోంది.ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా అమ్మవారి ఆలయ ఆశీర్వచన మండపంలో లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠించారు.తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహగణపతి పూజ జరిపించబడింది. అనంతరం శ్రీస్వామిఅమ్మవార్ల ఉత్స వమూర్తులను పల్లకీలో వేంచేబు చేయించి శాస్త్రోక్తంగా షోడశోపచారపూజలు జరిపించబడ్డాయి.

నిత్య అన్నదాన పథకంనకు దాతలు విరాళం

శ్రీశైలంప్రాజెక్టు,జూలై19,ప్రభాతవార్త

శ్రీశైలం మహాపుణ్యక్షే త్రంలో దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్యన్నదాన వితరణ పథనకంనకు విజయవాడ కె.రామకోటిరెడ్డి కుటుంబ సభ్యులతో కలసి రూ.1,01,116/-ల విరాళంను పర్యవేక్షకులు రవికి అందజేసారు.ముందుగా శ్రీస్వామిఅమ్మవార్లను దర్శించుకోని అనంతరం దాతలు విరాళంను అందజేసారు.తదుపరి దాతలకు శ్రీస్వామిఅమ్మవార్ల శేషవస్త్రములతో సత్కరించి లడ్డూ ప్రసాదాలను అందజేసి శ్రీస్వామిఅమ్మవార్ల చిత్రపటంను బహుకరించారు.

గ్రామాల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలి

ఆదోని,జూలై 19,ప్రభాతవార్త : గ్రామాల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి జిల్లా కలెక్టర్ రంజిత్ భాషాను కోరారు. శుక్రవారం ఎమ్మెల్యే పార్థసారథి కర్నూలులో జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదోని మండలంలో గనుల తవ్వకాల ద్వారా దెబ్బతిన్న అరికల్,కపటి,ఎస్ కొండాపురం,మండిగిరి,నాగలాపురం తదితర గ్రామాలకు మౌలిక వసతులైన రోడ్లు,పాఠశాల భవనాలు,వైద్యశాలల కల్పనకొరకు నిధులు ఇవ్వాలన్నారు. గ్రామాల అభివృద్ధి పనుల కొరకు రూ.5కోట్ల ప్రత్యేక నిధులు మంజూరుకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్‌ను ఎమ్మెల్యే కోరారు.

కక్ష్య రాజకీయాలు తగదు..

ఆదోని రూరల్,జూలై 19,ప్రభాతవార్త

కక్ష్య రాజకీయాలు తగదని మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి(ఎంహెచ్‌పిఎస్) రాష్ట్ర కార్యదర్శి నూర్ అహ్మద్ అన్నారు. శుక్రవారం ఎన్నికల అనంతరం రాష్ట్రంలో పార్టీలకతీతంగా హింసను ఎంహెచ్‌పిఎస్ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. రాజకీయ నాయకులు,కార్యకర్తలు ప్రజా సంక్షేమం కోసం తమ జీవితం అంకితం చేయాలి తప్ప కక్ష్యలు,కార్పణ్యాలు,రాగద్వేషాల కోసం కాదన్నారు. అధికార,ప్రతిపక్ష నాయకులు సంయమనం పాటిస్తూ కార్యకర్తలకు కౌన్సిలింగ్ ఇచ్చి శాంతిభద్రతల పరిరక్షణ కోసం నిజాయితీగా కృషి చేయాలన్నారు. పోలీస్ శాఖ కూడా నిఘా విభాగాల సమాచారం ఆధారంగా గొడవపడే అవకాశం ఉన్న వ్యక్తులను గుర్తించి కౌన్సిలింగ్ ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు.

రైతులకు పంటల భీమా,ఇన్స్యూరెన్స్ వెంటనే ఇవ్వాలి

ఆదోని రూరల్,జూలై 19,ప్రభాతవార్త

2023 పంటల భీమా,ఇన్సు రెన్స్ మరియు పెండింగ్‌లో ఉన్న రైతులకు ఇన్‌పుట్ సబ్సీడీని వెంటనే ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం(వ్యకాస) జిల్లా ఉపాధ్యక్షులు కె లింగన్న,మండల కార్యదర్శి రామాంజనేయులు,మండల అధ్యక్షుడు రంగనాథ్,ఏపి రైతుసంఘం మండల అధ్యక్షుడు శేఖర్,కెవిపిఎస్ మండల కార్యదర్శి తిక్కప్పలు డిమాండ్ చేశారు. శుక్రవారం మండల పరిధిలోని కుప్పగల్,దొడ్డనగేరి,మంత్రికి,పెద్ద తుంబళం,సంతెకూడ్లూరు గ్రామాల్లోని సచివాలయాల్లో అధికారులకు వినతిపత్రాలు అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న ఉపాధి బిల్లులు మంజూరు చేసి అందరికి పనులు కల్పించాలన్నారు. అలాగే కౌలు రైతులకు భూ యజమాని సంతకం లేకుండ గుర్తింపు కార్డు ఇచ్చి నష్ట పరిహారం అందించాలన్నారు. కూటమి ప్రభుత్వం వెంటనే రైతులకు రైతుభరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యకాస,రైతుసంఘం నాయకులు వెంకటేష్,కమల్‌నాథ్,గోపాల్,కర్ణ, అబ్బాస్,అయ్యన్న,కెవిపిఎస్ నాయకులు పరమేష్,నాగరాజు, ఉలిగప్ప,ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

వేల్పనూరులో ఫ్రైడే డ్రైడే కార్యక్రమం

వెలుగోడు,జూలై 19,ప్రభాతవార్త: మండల పరిధిలోని వేల్పనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సచివాలయం-1 లో ఫ్రైడే డ్రైడే కార్యక్రమం మరియు ఎలొసిడిసిని వైద్యాధికారులు డాక్టర్.జహీర్‌వలి, డాక్టర్.ప్రషీత్ పరిశీలించారు. ఈ నెల 18నుండి ఆగష్టు 2వ తేదీ వరకు కుష్ట నివారణ కార్యక్రమం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శిలు, ఏఎన్.ఎంలలు, ఆశా వర్కర్లు, అంగన్వాడీలు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

- పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్‌గౌడ్

హోళగుంద,జూలై 19,ప్రభాతవార్త : ప్రతిఒక్కరు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్‌గౌడ్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ గ్రామంలోని తమ ఇళ్ల వద్ద పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుంటే డెంగ్యూ,మలేరియా తదితర విషజ్వరాల బారిన పడకుండ ఉంటారన్నారు. గ్రామంలో విషజ్వరాలు ఎక్కువగా ఉన్నాయని తమ పిల్లలను వ్యాధుల బారిన పడకుండ కాపాడుకోవాల్సిన భాద్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. గ్రామంలోని పలు కాలనీల్లో డ్రైనేజీ మరమత్తులు చేయించి బ్లీచింగ్ పౌడర్ చల్లించడం జరిగిందన్నారు. ఏవైన సమస్యలుంటే తమ దృష్టికి తీసుకొస్తే వెంటనే సమస్యను పరిష్కరిస్తామని ఆయన పేర్కొన్నారు. ప్రతిఒక్కరు కాచి చల్లార్చిన నీటిని తాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు,పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

కార్యకర్తలపై దాడులుచేస్తే సహించేది లేదు

సింగరాజనహళ్ళి(మంత్రాలయం), జూలై 19,ప్రభాతవార్త: మంత్రాలయం నియోజక వర్గంలోని టిడిపి కార్యకర్తలపై దాడులుచేస్తే సహించేదిలేదని టిడిపి నియోజకవర్గ ఇంచార్జ్ రాఘవేంద్రరెడ్డి సోదరుడు రామకృష్ణారెడ్డి అన్నారు.శుక్రవారం మండల పరిధిలోని సింగరాజనహళ్ళి గ్రామంలో వైసిపి నాయకుల చేతిలో గాయపడిన టిడిపి కార్యకర్త లింగన్నను పరామర్శించారు.గ్రామానికి చెందిన వైసిపి నాయకుడు డీలర్ రామలింగ అనేవ్యక్తి టిడిపి కార్యకర్తపై దాడిచేసినట్లు తెలిపారు.దాడిచేసిన వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరుతామన్నారు.టిడిపి కార్యకర్త కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు గోపాల్‌రెడ్డి,నాగలాపురం సర్పంచ్ వీరేష్,హనుమయ్య, నరసింహ,గంగన్న,బసప్ప,నాగరాజు,రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మానవత్వంతో మనిషిని ప్రేమించటమే సాయి పూజ..సాయి దైవత్వం..

- గురుపౌర్ణమి మహోత్సవాలు..సాయినాథునికి విశేష పూజలు..

కోసిగి, జూలై 19, ప్రభాతవార్త

"సంపూర్ణ మానవత్వంతో మనిషిని మనిషిగా ప్రేమించుటమే సాయి పూజ అని అదే దైవత్వం" ఆషాడ మాస పౌర్ణమిని గురు పౌర్ణమి పేరుతో నిర్వహించుకోవడం పూర్వం నుండి వస్తున్న ఆనవాయితీ..ఈ క్రమంలోనే ఈ నెల21వ తేది ఆదివారం ఆషాఢ శుద్ధ పౌర్ణమి సందర్భంగా గురుపౌర్ణమి పర్వదినాన్ని కోసిగిలో వైభవోపేతంగా ఈ సంవత్సరం కూడానిర్వహించేందుకు సాయిబాబా దేవాలయ నిర్వహకులు సాయిబుత్విక్ గట్టు రమేష్, సాయిసేవక్ పాండురంగలు తెలిపారు..ఈ సందర్భంగా గురుపౌర్ణమిని పురస్కరించుకుని ఆధ్యాత్మిక కార్యక్రమాలను ఏర్పాటు చేసారు.. ఇందులో భాగంగా ఈ నెల 21ఆదివారం తెల్లవారుజామున 5 గంటలకు షిరిడి సాయిబాబాకు కాకడ ఆరతి, అలాగే ఉదయం 6 గంటలకు సాయిబాబాకు సుప్రభాతం, ఉదయం 7 గంటలకు అభిషేకాలు, 8.30 గంటలకు ఉచిత సామూహిక సాయి సత్యవ్రతాలు, విరాట్ సాయిస్తోత్రం పఠనంతో పాటు బాబావారి నిత్య ప్రార్థన పఠనం ఉంటుందని తెలిపారు.. ఇక మధ్యాహ్నం 12 గంటలకు మధ్యాహ్నఆరతి, 1 గంటకు సాయిబాబా ఊరేగింపు..కార్యక్రమ ప్రదేశం నఉండి బయలుదేరి తిరిగి కార్యక్రమ ప్రదేశంనకు చేరుట..అంతేకాక మధ్యాహ్నం 3 గంటలకు సాయిసేవక్ పాండురంగతో గురదేవులు శ్రీ అమ్ముల సాంబశివరావు రచించిన షిరిడి సాయిబాబా జీవిత చరిత్ర నుండి 14వ అధ్యాయం చదువుట, అనంతరం సాయిబాబా భజన పాటలు, బాబా దీక్ష తీసుకున్న వారినుండి సత్సంగ ప్రసంగములు, సాయంత్రం 6 గంటలకు ధూప్ ఆరతి, రాత్రి 9 గంటలకు షిరిడి సాయిబాబా వారికి శేజ్ ఆరతిరాత్రి 10 గంటలకు సాయిబాబా పవళింపు సేవ జరుతున్నట్లు పేర్కొన్నారు.. ఇక రెండో రోజు 22వ తేదిన ఉదయం 5 గంటలకు షిర్డి సాయిబాబా వారికి కాకడ ఆరతి.. ఉదయం 6 గంటలకు మంగళ ఆరతితో కార్యక్రమం ముగిస్తుందని వారు తెలిపారు.. కావునభక్తులు ఈ కార్యక్రమాల్లో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని సాయిసేవకులు కోరారు..సాయి భక్తులు సాయి నామాన్ని స్మరించండి.. తరించండి.. శ్రీసాయి నామాన్ని లిఖించండి..సుఖించండి అని తెలుపుతున్నారు...

శ్రీమఠానికి రూ.లక్ష విరాళం

మంత్రాలయం,జూలై 19,ప్రభాతవార్త:

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠానికి బెంగళూరుకు చెందిన భక్తుడు రూ.లక్ష నగదునువిరాళంగా ఇచ్చినట్లు శ్రీమఠం మేనేజర్ ఎస్‌కె శ్రీనివాసరావు శుక్రవారం విలేకరులకు తెలిపారు.వివరాల మేరకు గంగాధర్‌రెడ్డి అనే భక్తుడు శ్రీమఠం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత అన్నదాన కార్యక్రమానికి ఈ నగదును అందజేసినట్లు పేర్కొన్నారు.విరాళం ఇచ్చిన భక్తుడిని పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థులుఫల,పుష్ప,మంత్రాక్షితలతో ఆశీర్వదించారు.

శిథిలావస్థలో ఉన్న పశువైద్యశాలను కూల్చి కొత్తది నిర్మించాలి

కర్నూలు రూరల్,జూలై 19,ప్రభాతవార్త

కర్నూలు మండల పరిధిలోని జి సింగవరం గ్రామంలో శిథిలావస్థలో ఉన్న పశువైద్యశాలను కూల్చి కొత్తది నిర్మించాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు డి రాఘవేంద్ర డిమాండ్ చేశారు. శుక్రవారం డివైఎఫ్ఐ నాయకులతో కలిసి పశువైద్యశాలను సందర్శించారు. ఈ సందర్భంగా రాఘవేంద్ర మాట్లాడుతూ పశువైద్యశాల పూర్తిగా శిథిలావస్థలోకి చేరిందని ప్రమాదాలు తెచ్చిపెట్టే నిలయంగా మారిందని అన్నారు. పశువుల ఆరోగ్యం నిమిత ్తం వెళ్లే రైతులు అక్కడ పనిచేసే సిబ ్బంది ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని వెళ్లాల్సిన పరిస్థితి ఉందన్నారు. అక్కడున్న రైతులను ఇతర ప్రజానీకంతో మాట్లాడితే ఇదివరకే జెడి ఈ సమస్యను పరిశీలించారని ఎమ్మెల్యే సైతం మూసి వెళ్లారని అధికార యంత్రాంగం అంతా వచ్చి మూసినప్పటికీ సమస్య పరిష్కారం చేయడంలో నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. చిన్న వర్షం కురిసినా ఆ వర్షపునీటికి పశువైద్యశాల నీటితో నిడిపోయే పరిస్థితి ఉందని, గుర్తుతెలియని వ్యక్తులు విలువైన సామాగ్రిని దొంగిలిస్తున్నారని అన్నారు. వెంటనే ప్రభుత్వ యంత్రాంగం జోక్యం చేసుకుని శిథిలావస్థలో ఉన్న వైద్యశాలను కూల్చివేసి కొత్త భవనం నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల కార్యదర్శి ప్రకాష్,మండల నాయకులు కిషన్,సురేష్,గ్రామ నాయకులు దస్తగిరి భాష పాల్గొన్నారు.

ప్రభుత్వ అనుమతులు వచ్చిన వెంటనే జర్నలిస్టులకుఇళ్ల స్థలాలు

- పత్తికొండ ఆర్డీఓ రామలక్ష్మి

ఆలూరు,జూలై 19,ప్రభాతవార్త : ప్రభుత్వ అనుమతులు వచ్చిన వెంటనే జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేస్తామని పత్తికొండ ఆర్డీఓ రామలక్ష్మి అన్నారు. శుక్రవారం ఆలూరుకు వచ్చిన ఆర్డీఓను ఏపియుడబ్ల్యుజె నాయకులు కలిశారు. ఈ సందర్భంగా ఏపియుడబ్ల్యుజె జిల్లా ఉపాధ్యక్షులు స్వరూప్‌కుమార్ మాట్లాడుతూ నిమోజకవర్గంలోని ఆయా మండలాల్లో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు చూపించాలన్నారు. కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి అర్హులైన విలేకర్లకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేస్తామని ఆర్డీఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో తాలుక కార్యదర్శి చంద్రబాబు,ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు రాజేష్,మండల అధ్యక్ష,కార్యదర్శులు గోపాల్,వీరేష్,షార్జాన్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కలెక్టర్ ఆదేశాలమేరకు జ్యోతికి లక్ష్మాపురం గురుకులంలో సీటుకేటాయింపు

పగిడ్యాల, జూలై 19, ప్రభాతవార్త : నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి ఆదేశాలమేరకు వాసంతి అక్క జ్యోతిని పగిడ్యాల మండలం లక్ష్మాపురం అంచవద్ద ఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాలలో 7వతరగతిలో శుక్రవారం ఆడ్మిషన్ ఇవ్వడం జరిగిందనీ ప్రిన్సిపాల్ వెంకటరమణమ్మ తెలిపారు. నంద్యాల జిల్లా పగిడ్యాల మండలం కొత్తముచ్చుమర్రి పరిధిలోని కొత్త ఎల్లాలకు చెందిన వాసంతి సంఘటన రాష్ట్రంలో సంచలనం సృష్టించింది.వాసంతి తల్లిదండ్రులు నిరుపేద కుటుంబము కావడంతో వాసంతి సోదరి జ్యోతిని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాలలో సీటు ఇప్పించాలనీ వాసంతి తల్లిదండ్రులు జిల్లా కలెక్టర్ రాజకుమారిని కోరారు. వాసంతి కుటుంబము నిరుపేదలు కావడంతో వారి కుటుంబానికి బరోసా కల్పించేందుకు డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌బాలికల గురుకులంలో సీటు ఇవ్వాలనీ జిల్లా కో- ఆర్డినేటర్ ను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ రాజకుమారి ఆదేశాలమేరకు ఎపి ఎస్ డబ్ల్యూ ఆర్ఈ కార్యదర్శి శ్రీమతి శ్రీదేవి సూచనలమేరకు కుమారి జ్యోతిని (వాసంతి అక్క) 7వతరగతికి సీటుకెటాయించడం జరిగిందనీ ప్రిన్సిపాల్ వెంకటరమణమ్మ తెలిపారు. వాసంతి తల్లిదండ్రులు అవసరమైన పత్రాలు అందజేసి గురుకుల బాలికల పాఠశాలలో చేర్పించారనీ ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో చైల్డ్‌ప్రొటెక్షన్ అధికార

కౌలు రైతులకు కౌలుకార్డులు పంపిణీ

వెల్దుర్తి,జులై19,ప్రభాతవార్త : మండలంలోని తహశీల్దార్ కార్యాలయంలో గ్రామ విఆర్ఓలకు కౌలుకార్డుల జారీపై సమావేశం నిర్వహించారు.అర్హులైన కౌలు రైతులకు కౌలుకార్డులను తహశీల్దార్ అనంతఆచారి మండల వ్యవసాయాధికారి (ఏఓ) అక్బర్‌బాషతో కలిసి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన కౌలు రైతులు ఆయా గ్రామాల విఆర్వోలను సంప్రదించి కౌలుకార్డులను పొందాలని కోరారు.కౌలుపై భూములను సాగుచేస్తున్న కౌలు రైతులకు తప్పనిసరిగా కౌలుకార్డులను జులై నెల ఆఖరులోపు జారీ చేయాలని విఆర్వోలను ఆదేశించారు.కౌలు కార్డులు జారీ చేయడం వల్ల భూ యజమానులకు ఎటువంటి నష్టం జరగదని అవగాహన కల్పించి విఆర్వోలను ఆదేశించారు.కౌలు రైతులకు వ్యవసాయ రాయితీ పథకాలు వర్తిస్తాయని ఏఓ అక్బర్‌బాష తెలిపారు.కౌలురైతులకు కౌలుకార్డులు పొది పంటనమోదు చేసుకోవచ్చన్నారు.దీంతో ఉచిత పంటల భీమా, సున్నావడ్డీ,బ్యాంకులో పంట రుణాలు,కనీస మద్దతు ధరపై పంట దిగుబడి అమ్మకాలు చేసుకోవచ్చన్నారు.కౌలుకార్డులు పొందిన రైతులు రైతుసేవాకేంద్రాలలో సంప్రదించాలన్నారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ అనంతఆచారి,ఏఓ అక్బర్‌బాష,డిటి ధనుంజయరెడ్డి,ఆర్ఐ మస్తాన్,విఆర్వోలు,విఆర్ఏలు పాల్గొన్నారు.

సబ్ రిజిస్ట్రార్‌లను సస్పెండ్ చేయాలి

: కర్నూలు జిల్లా రిజిస్ట్రార్‌పై చర్యలు తీసుకోవాలి

: కర్నూలు కల్లూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు అవినీతి అక్రమాలకు కేరాఫ్ అడ్రస్

కర్నూలు జులై 19, ప్రభాతవార్త : అక్రమ రిజిస్ట్రేషన్లు రద్దు చేయాలి, అవినీతికి పాల్పడిన సబ్ రిజిస్ట్రార్‌లను, జిల్లా రిజిస్ట్రార్‌ను సస్పెండ్ చేయాలి. కర్నూలు కల్లూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు అవినీతి అక్రమాలకు కేరాఫ్ అడ్రస్ గా మారాయని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నగేష్, బాధితుడు అన్నయ్య, జిల్లా కార్యదర్శి అబ్దుల్లా ఆరోపించారు. రిజిస్ట్రార్ కార్యాలయం ముందు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ధర్నాను ఉద్దేశించి డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నగేష్ మాట్లాడుతూ 1982వ సంవత్సరం ప్రెస్ లో పని చేస్తున్నందుకు ప్రభుత్వం ఆనాడు మూడు సెంట్ల స్థలాన్ని సర్వే నంబర్ 19/136 337 లో ప్లాట్ నెంబర్ 48నీ ఆర్.ఏ పెద్దయ్యకు ఇచ్చారు. ఆర్.ఏ పెద్దయ్య 1986లో చనిపోయారు. అనంతరం వారి కుమారులు స్థలంలో పునాదులు వేసుకొని గుడిసె నిర్మించుకున్నారు. 2022 డిసెంబర్ 19వ తేదీ 19304/2022 డాక్యుమెంట్ నంబర్తో ఎలాంటి ఆధారాలు లేకుండా అక్రమార్కులకు కర్నూలు సబ్ రిజిస్ట్రార్ చైతన్య రాయులు అక్రమ రిజిస్ట్రేషన్ చేశారు. విషయం తెలుసుకున్న బాధితులు జిల్లా రిజిస్ట్రార్‌కు కంప్లైంట్ చేస్తే మళ్లీ తిరిగి అదే స్థలాన్ని సబ్ రిజిస్ట్రార్ ప్రవీణ్ కుమార్ 2023 ఫిబ్రవరి 16వ తేదీ డాక్యుమెంట్ నెంబర్ 2401/2023 ఫేక్ డాక్యుమెంట్ లతో, అలాగే తాసిల్దార్ వెంకటేష్ నాయక్ పేరుతో ఒక ఫేక్ జెన్యూన్ సర్టిఫికెట్గా చూపించి మరోసారి అక్రమంగా రిజిస్ట్రేషన్ చేశారు. ఈ విషయం పైన బాధితుడు స్పందనలో కంప్లైంట్ ఇస్తే జిల్లా రిజిస్ట్రార్‌కు సంబంధిత రిజిస్ట్రేషన్ లపై విచారణ చేయాలని ఆదేశించారు. జిల్లా రిజిస్టర్ ఉద్దేశపూర్వకంగా ఫేక్ సర్టిఫికెట్లతో అక్రమ రిజిస్ట్రేషన్ చేసుకున్న అక్రమార్కులను, ఫేక్ సర్టిఫికెట్లతో రిజిస్ట్రేషన్ చేసిన సబ్ రిజిస్ట్రార్‌లను కాపాడడానికి బాధితుడిని జెన్యూన్ సర్టిఫికెట్ తీసుకురావాలంటూ ఇబ్బంది పెడుతున్నాడు. తాసిల్దార్ కార్యాలయం నుండి 2401/2023 సంబంధించినవి ఫేక్ సర్టిఫికెట్లని నిర్ధారించినవి, ప్లాట్ నంబర్ 45 పెద్దయ్యకు కేటాయించినట్లు తాసిల్దార్ ఇచ్చిన లిస్టు, ఫీల్డ్ లో పెద్దయ్య వారసులు ఉన్నట్లు సర్వేర్ ఇచ్చిన రిపోర్టును సబ్మిట్ చేసిన అక్రమార్కుల నుండి మామూలు వసూలు చేసి జిల్లా రిజిస్ట్రార్ ఎలాంటి చర్యలు తీసుకోవట్లేదని ఆరోపించారు. అలాగే కల్లూరు సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో 12105/2023, పద్మశాలి పేద పిల్లలకు చదువుకోవడానికి ఇచ్చిన హాస్టల్ స్థలాన్ని 12106/2023 డాక్యుమెంట్ నెంబర్ లో అక్రమ రిజిస్ట్రేషన్ చేశారు. 1282/2023, 7919/2024 డాక్యుమెంట్ నంబర్లపై విచారణ చేసి అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసిన సబ్ రిజిస్ట్రార్‌లపై చర్యలు తీసుకొని, వారిని కాపాడుతున్న కర్నూలు జిల్లా రిజిస్ట్రార్ సిహెచ్ నాగలింగేశ్వర రావును సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అబ్దుల్లా, రైతు సంఘం నాయకులు దస్తగిరి పాల్గొని ప్రసంగించారు. డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాఘవేంద్ర, నగర అధ్యక్ష కార్యదర్శులు గౌతమ్ హుస్సేన్ భాష నగర నాయకులు మహేష్ శివశంకర్ జిల్లా నాయకులు శంకర్ బాధితుడి మిత్రులు మద్దిలేటి, సజీవరావు, భాస్కరు రాజు తదితరులు పాల్గొన్నారు.

వెల్దుర్తిలో
ఉచిత కంటి వైద్యశిబిరం

--సత్యసాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో ఉచితకంటి వైద్యశిబిరం,మొక్కలు నాటే కార్యక్రమం...

వెల్దుర్తి,జులై19,ప్రభాతవార్త : మండల కేంద్రమైన వెల్దుర్తి బాలుర ఉన్నతపాఠశాల ఆవరణంలో శుక్రవారం శ్రీ సత్యసాయి సేవా సంస్థలు కర్నూలు భజన మండలి జిల్లా అధ్యక్షులు సాయిక్రిష్ణారెడ్డి వెల్దుర్తి సత్యసాయి భజన మండలి అధ్యక్షులు తిరివీధి సాయిప్రసాద్‌తో కలిసి పలు కార్యక్రమాలు చేశారు.ముందుగా పాఠశాల ఆవరణంలో శ్రీ సత్యసాయి ప్రేమ తరు కార్యక్రమంలో భాగంగా దాదాపు 200 మొక్కలు నాటారు.అనంతరం కర్నూలు మోడ్రన్ ఐ కంటి వైద్యశాల సహాకారంతో ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహించి దాదాపు 500 మంది విద్యార్థుల కళ్లను పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుట్టపర్తి సాయిబాబా 100వ జయంతిని పురస్కరించుకొని ఈ కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. మొక్కలు లేని కారణంగా రాబోవు తరానికి నీళ్ల సైతం దొరుకుతాయో లేదో అన్నారు.మనమంతా కలిసి మొక్కలు నాటే కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో కర్నూలు భజన మండలి జిల్లా అధ్యక్షులు సాయిక్రిష్ణారెడ్డి,వెల్దుర్తి సత్యసాయి భజన మండలి అధ్యక్షులు తిరివీధి సాయిప్రసాద్,తిరివీధి కిశోర్,తిరివీధి ప్రకాష్,ఓంగోలు సాయి,సురేష్‌యాదవ్,పట్టాభి,కరుణాకర్‌రెడ్డి,పాఠశాల హెచ్ఎం రామనాయక్,ఉపాధ్యాయులు బ్రహ్మయ్య,హెల్పింగ్‌హ్యాండ్స్ సొసైటీ అధ్యక్షులు వి.యం.హరిసింహానాయుడు,విద్యాసంస్థల నిర్వాహకులు జి.రమణాచలం,రమణయాదవ్,జలప్రతాప్,శ్రీనివాసులుకర్నూలు మోడ్రన్ఐ హాస్పిట్ డాక్టర్.హరి తదితరులు పాల్గొన్నారు.

అలైడ్ అండ్ హెల్త్‌కేర్ ప్రొఫెషన్స్
డిప్లొమో ఇన్ పారామెడికల్ కోర్సులకు దరఖాస్తులు

కర్నూలు హాస్పిటల్, జూలై 19, ప్రభాతవార్తః ఏపీ స్టేట్ అలైడ్ అండ్ హెల్త్‌కేర్ ప్రొఫెషన్స్ డిప్లొమో ఇన్ పారామెడికల్ కోర్సులకు ఇంటర్మీడియట్ అర్హత గల అభ్యర్థుల నుంచి ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. ధరఖాస్తులు 06-08-2024 సాయంత్రం 5 గంటల లోపు (ఆఫీసు పనిదినాలలో) కర్నూలు వైద్యకళాశాల కర్నూలు నందు రూ.100లు రుసుం చెల్లించి వారి పేర్లు నమోదు చేసుకోవాలని, ధరఖాస్తులు పూర్తిగా పూర్తించనిచో వారి ధరఖాస్తులను ఎట్టి ప్రత్యుత్తరములు లేకుండా తిరస్కరించబడును. పోస్టుద్వారా వచ్చిన ధరఖాస్తులు స్వీకరించబడవు. ధరఖాస్తులను డబ్ల్యూడబ్ల్యూ.ఏపీపీఎంబి.కమ్.ఇన్/ఏపీపీఎస్ఏహెచ్‌పిసి.కమ్.ఇన్ వెబ్‌సైట్ నందు లభించును. డిప్లొమో ఇన్ పారామెడికల్ కౌన్సిలింగ్ కరూ ్నలు వైద్యకళాశాల కర్నూలు నందు 19-08-2024 నిర్వహించబడును. పారామెడికల్ కోర్సులకు ఇంటర్మీడియట్ లేదా తత్సమాన విద్యార్హత కలిగిన అభ్యర్థులు మాత్రమే ధరఖాస్తు చేసుకోవాలి. ఇంటర్మీడియట్ బైపీసీ చదివిన విద్యార్థులకు మొదటి ప్రాధాన్య ఇవ్వబడును. తదుపరి ప్రాధాన్యత మిగిలిన గ్రూపులకు ఇవ్వబడును.

కొండమనాయుని పల్లి పాఠశాల అకస్మిక తనిఖీ

ఆవుకు, జూలై 19, ప్రభాతవార్తః ఆవుకు మండలం కొండమనాయుని పల్లి గ్రామంలో వున్న ఎంపీపీ స్కూల్‌ను శుక్రవారం మండలం ఎంపీడిఓ అన్నారెడ్డి మాలరెడ్డి అకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈసందర్భంగా మధ్యాహ్నభోజన పథకాన్ని పరిశీలించి భోజన నిర్వాహకులకు తగిన సూచనలు ఇచ్చారు. అనంతరం గ్రామంలోని సచివాలయాలను సందర్శించి రికార్డులను పరిశీలించారు. అదేవిధంగా సచివాలయ సిబ్బందికి ప్రజలకు అందుబాటులో ఉండాలని ప్రజల సమస్యలను పరిష్కరించడానికి కృషిచేయాలని ఆయన తెలిపారు.

కౌలు రైతులకు అవగాహన సదస్సు

చాగలమర్రి, జూలై 19, ప్రభాతవార్త: పట్టణంలోని 3వ రైతుభరోసా కేంద్రంలో మండల వ్యవసాయాధికారి రంగనేతాజీ, డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం కౌలు రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఏవో మాట్లాడుతూ కౌలుకు పొలం తీసుకుని పంటలను సాగు చేస్తున్న రైతులు ప్రతిఒక్కరు పంటసాగు హక్కుపత్రాలు తీసుకోవాలని వాటి వల్ల కౌలు రైతులు ప్రకృతి వైపరీత్యాలు జరిగినప్పుడు పంట నష్టపరిహారం, పంటల బీమా, పంట కొనుగోలు సమయంలో ధాన్యం సేకరణకు కౌలు కార్డు అవసరపడుతుందన్నారు. ఈ కౌలు కార్డు పొందుటకు రైతులు పొలం పాస్‌బుక్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, యజమాని ఆధార్‌కార్డు, 1బీ ఫారం, రెండు పాస్‌ఫోటోలు జత చేసి సమీప వీఆర్వోలకు అందజేయాలన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి కౌలు రైతు వినియోగించుకోవాలని కోరారు.

కమ్యూనిటీ సైన్స్‌కోర్సులకు
దరఖాస్తులు ఆహ్వానం

నంద్యాల విద్య, జూలై 19, ప్రభాతవార్తః ఆచార్య ఎన్‌జిరంగా అగ్రికల్చర్ యూనివర్శిటిలో ఈ విద్యాసంవత్సరానికి బిఎస్సీ (అనర్స్) కమ్యూనిటీ సైన్స్‌కోర్సులో ప్రవేశాలకు ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు యూనివర్శిటి అధికారులు నోటిఫికేషన్ జారీచేశారు. ఇంటర్మీడియట్ ఎంపిసి, ఎం బైపిసి, బైపీసీ, లేదా హోం సైన్స్ డిప్లొమో కోర్సు పాస్ అయిన విద్యార్థులు ఈకోర్సులో చేరడానికి అర్హులన్నారు. 17 నుంచి 22 సంవత్సరాల మధ్య వయసు ఉన్న అభ్యర్థులు అర్హులన్నారు. రూల్ ఆఫ్ రిజర్వేషన్ ఇంటర్ మార్కుల ఆధారంగా ఎంపిక చేస్తారు. ధరఖాస్తులను ఆఫ్‌లైన్ ద్వారా గుంటూరులోని అగ్రికల్చర్ యూనివర్శిటి కార్యాలయంలో ఈనెల 29 లోపల ధరఖాస్తులు అందించాలని సూచించారు.

ఎస్ఐకి సన్మానం

చాగలమర్రి, జూలై 19, ప్రభాతవార్త: ఈనెల 6వ తేదిన నెలవంక దర్శనంతో మొహర్రం నెల ప్రారంభమై 7వ తేదిన గ్రామంలోని చిన్నమకానం వీధిలో ఉన్న లాల్‌స్వామి మకానం వద్ద స్వామిని కొలువుదీర్చారు. ఈ వేడుకలు శుక్రవారం నిర్వహించిన జియరత్ కార్యక్రమంతో ముగిశాయి. పది రోజులపాటు భక్తుల పూజలు అందుకున్న లాల్‌స్వామిని 9,10వ రోజు రెండు రోజులపాటు చిన్న సరిగెత్తు, పెద్ద సరిగెత్తు సందర్భంగా స్వామిని గ్రామంలోని ప్రధాన వీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రూరల్ సీఐ హనుమంతు నాయక్ ఆధ్వర్యంలో ఎస్ఐ రమణయ్య ప్రత్యేక బందోబస్తును ఏర్పాటు చేసి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పండుగను సజావుగా జరిగేందుకు సహకరించినందుకు కమిటీ సభ్యులు పూలమాలలువేసి శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు ముల్లా జిలానీబాషా, ఉపాధ్యక్షులు ముల్లా షబ్బీర్ అహమ్మద్, కోశాధికారి ముల్లా రఫి, సంయుక్త కార్యదర్శి ముల్లా ఇబ్రహీం, సభ్యులు ముల్లా షఫి, ముల్లా షంషీర్, ముల్లా సాబీర్,

ఇది విద్యార్థి యువజన ప్రజా ప్రభుత్వం

ఆదోని రూరల్,జూలై 19,ప్రభాతవార్త : ఇది విద్యార్థి యువజన ప్రజా ప్రభుత్వమని టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రామాంజనేయులు అన్నారు. శుక్రవారం విజయవాడలోని ఉండవల్లి నివాసంలో తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి,విద్య,ఐటి శాఖ మంత్రి నారా లోకేష్‌ను టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రామాంజనేయులుతో పాటు జిల్లా నాయకులు చూడి శివమూర్తి,బోయ తేజ,రమేష్,మునినాయుడు,ఆదోని నియోజకవర్గ అధ్యక్ష,కార్యదర్శులు బెస్త జయసూర్య,బల్లేకల్లు సూర్య,గణేష్,తిమ్మరాజు,రఘు తదితరులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వం ఎన్ని రకాలుగా ఇబ్బందులు పెట్టినా అక్రమ నిర్బంధాలు,అక్రమ కేసులు పెట్టినా విద్యార్థులు,యువత సమస్యలపై అలుపెరుగని పోరాటాలు చేసి చైతన్య పరిచి ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేసుకున్నారన్నారు. ముఖ్యంగా కర్నూలు జిల్లా విద్యార్థి విభాగం అద్భుతంగా పని చేశారని కొనియాడారు. జిల్లాలో ఎన్నడూ లేని విధంగా ఐదుసీట్లు రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

రోడ్ల విస్తరణకు సహకరించాలి

కర్నూలు మున్సిపల్, జూలై 19, ప్రభాతవార్తః అంబేద్కర్ సర్కిల్ నుండి కింగ్ మార్కెట్ వరకు చేపట్టనున్న రోడ్డు విస్తరణకు సహకరించాలని షాపులు కోల్పోనున్న యజమానులకు డిసిసి సంధ్యా కోరారు. శుక్రవారం నగర కౌన్సిల్ హాల్‌లో రోడ్డు విస్తరణలో షాపులు కోల్పోనున్న 89 మంది బాధితులతో సమావేశం నిర్వహించి అభిప్రాయాలు స్వీకరించారు. కార్యక్రమంలో ఏసిపిలు శశిలత, రంగస్వామి, సూపర్‌వైజర్‌లు శబ్రిష్, మంజులమ్మ, సూపరింటెండెంట్ సుబ్బన్న, జూనియర్ అసిస్టెంట్ భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు పంటల భీమా అమలు చేయాలి

-ఏపీ రైతు వ్యవసాయ కార్మిక సంఘాలు

కొత్తపల్లి, జూలై 19, ప్రభాతవార్తః వ్యవసాయ సీజన్ ప్రారంభమై రైతులు పెట్టుబడికి అప్పులుచేయాల్సిన పరిస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం పెట్టుబడి సాయం రూ.20 వేలు ఇస్తామన్న హామిని, పంటల భీమాను అమలు చేసి రైతులను ఆదుకోవాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎన్ స్వాములు, రైతు సంఘం నాయకులు జి దాసులు డిమాండ్ చేశారు. వారు శుక్రవారం పెద్దగుమ్మడాపురం, శివపురం గ్రామ సచివాలయాల్లో రైతు, కౌలు రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల రాష్ట్ర కమిటి మేరకు వినతిపత్రం అందించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు అధికారంలోకి వస్తే పెట్టుబడి సాయం రూ.20 వేలు ఇస్తామని హామి ఇచ్చారు. గత ప్రభుత్వం 450 మండలాల్లో కరువు ఏర్పడితే 120 మండలాలను మాత్రమే కరువు మండలాలుగా ప్రకటించింది. కరువు మండలాలుగా ప్రకటించిన ఇంత వరకు ఎలాంటి సహాయం అందించలేదు. ప్రభుత్వం అందించే పెట్టుబడి సాయం కౌలు రైతుకు అందడం లేదు. కౌలు రైతులకు యజమానులతో సంబంధం లేకుండా గ్రామసభలు నిర్వహించి అక్కడికక్కడే గుర్తింపు కార్డులు మంజూరు చేసి పంట రుణాలు, భీమా సౌకర్యం కల్పించాలన్నారు. ఉపాధి కూలీలకు పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ఇప ్పటికైనా ప్రభుత్వం ఇచ్చిన హామిలను నిలబెట్టుకోవాలని రైతులకు పెట్టుబడి సాయం రూ.20 వేలు ఇవ్వాలని, రూ.2 లక్షల వరకు రైతులకు, కౌలు రైతులకు అన్నిరకాలుగా రుణాలు మాఫీ చేయాలని, వ్యవసాయ మోటర్లకు మీటర్లు పెట్టె జీఒను.22ను రద్దుచేయాలని వ్యవసాయానికి ఉచిత కరెంటు అందజేయాలని, పంటల భీమా సంక్షేమ పథకాలు రైతులందరికి అందించాలని, ఉపాధి కూలీలకు పనికల్పించి రూ.600లు వేతనం ఇవ్వాలని తదితర డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందించారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు యేసన్న, దేవకుమార్, డివైఎఫ్ఐ నాయకులు, చిన్నస్వామి రమణ, యేసేపు, ప్రేమ్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలపై అవగాహన

పాములపాడు, జూలై 19, ప్రభాతవార్తః గ్రామాల్లో బాల్య వివాహాలు అరికట్టాలని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ లలితా ప్రభావతి అన్నారు. శుక్రవారం రు ద్రవరం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో బాలసభ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ లింగ వివక్షత లేకుండా బాలికలను చదివించాలని సూచించారు. కిశోర బాలికలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని పేర్కొన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో అందించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. బేటి బచావో, బేటి పడావో కార్యక్రమంపై అవగాహన కల్పించారు. సీజనల్ వ్యాధుల గురించి, డెంగ్యూ, మలేరియా వ్యాధులపై జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ లక్ష్మీదేవి, సరోజలు పాల్గొన్నారు.

గూడ్‌షెడ్ కార్మికులను ఇబ్బందుల నుంచి కాపాడండి

-రైల్వే డిఆర్ఎంకు సిఐటియు వినతి

నంద్యాల విద్య, జూలై 19, ప్రభాతవార్తః గుంటూరు డివిజన్ పరిధిలోని ప్రధాన రైల్వేదారిలో నంద్యాల జంక్షన్ చాల పెద్దదని ఇక్కడ గూడ్‌షెడ్ కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని వారిని కాపాడాలని రైల్వే డిఆర్ఎం రామకృష్ణకు సిఐటియు నాయకులు కోరారు. శుక్రవారం నంద్యాల రైల్వేస్టేషన్‌లో డిఆర్ఎంకు సిఐటియు నాయకులు మద్దలు, లక్ష్మణ్, మహమ్మద్ గౌస్‌లు మాట్లాడారు. ఈజంక్షన్‌లో ఏదో ఒక గూడ్స్ వ్యాగిన్ వచ్చి బియ్యం, ఎరువులు లాంటివి దించడానికి అణువుగా ఉందని అయితే ప్లాట్‌ఫాం లేకపోవడంతో గూడ్‌షెడ్ హామాలి వర్కర్లు చాల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బరువులు మోసే సమయంలో ప్లాట్‌ఫాం లేక కిందపడడం, గాయాలుకావడం, చాల మంది ఆసుపత్రులపాలు కావడం జరిగిందన్నారు. ఇక్కడికి రావాలంటే కూడ లారీ డ్రైవర్లకు చాల ఇబ్బందికరంగా ఉందని రోడ్డు సౌకర్యం కల్పించాలని అనేకసార్లు రైల్వే జిఎం దృష్టికి తీసుకెళ్లాం. హామి ఇచ్చారు కానీ ఇంతవరకు రోడ్డు సౌకర్యం, ప్లాట్‌ఫాం నిర్మాణం గానీ జరగలేదు. గూడ్‌షెడ్ కార్మికులను అదుకునేందుకు తక్షణమే ఈకార్యక్రమాలు చేపట్టాలని వారు కోరారు. పలువురు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

పత్తికొండ,జూలై 19,ప్రభాతవార్త : ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని మండల అభివృద్ధి అధికారి రామారావు ,ఈఒపిఆర్‌డి మునిస్వామిలు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని దేవనబండ గ్రామంలో పారిశుద్ధ్య పనులను వారు పరిశీలించారు. దేవనబండ గ్రామం నందు పంచాయతీ సెక్రటరీ పవన్ పారిశుద్ధ్య కార్మికుల చేత చెత్త చెత్తకుప్పలు,మురికి కాలువలు శుభ్రం చేయించి,నీటి ట్యాంకులను క్లోరినేషన్ చేయడమైంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల ప్రబలకుండ మురికి కాలువలు శుభ్రం చేసి బ్లీచింగ్ పౌడర్ చల్లాలని ఆదేశించారు. అలాగే హైస్కూల్ విద్యార్థులకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. దోమల వలన డెంగ్యూ,మలేరియా,చికెన్ గున్యా తదితర విష జ్వరాలు వస్తాయన్నారు. ప్రతిఒక్కరు వారానికి ఒకసారి నిల్ల ఉన్న నీరు శుభ్రం చేసి ఆరిన తర్వాత నింపుకోవాలని సూచించారు. సాయంత్రం వేపాకు పొగ వేసుకుంటే మంచిదన్నారు. అనారోగ్యాలకు గురైన వారు వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మలేరియా సబ్ యూనిట్ అధికారి వెంకటేశ్వర్లు,ఆరోగ్య కార్యకర్త రుద్రమ్మ,పారిశుద్ధ్య కార్మికుల, ఆశాలు పాల్గొన్నారు.

చెంచుగూడెంలో ఉచిత వైద్యశిబిరం

కొత్తపల్లి, జూలై 19, ప్రభాతవార్తః గ్రామీణ ప్రాంతాల్లో వున్న ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారి జబ్బీర్ తెలిపారు. ఆయన శుక్రవారం మండలంలోని ఎర్రమఠం, ముసలమడుగు, చెంచుగూడెంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల ప్రబలడంతో ప్రజలందరు పలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా గ్రామాల్లో పనిచేస్తున్న సంబంధిత అధికారులు మంచినీటి ట్యాంకులను శుభ్రం చేస్తు మంచినీటి పైపులైన్ లీకేజీలను అరికట్టెవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలు సీజనల్ వ్యాధులు రాకుండా కాంచిన నీటిని తాగాలన్నారు. అలాగే చెంచుగూడెంలో వున్న చెంచు గిరిజనులను ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. గ్రామాల్లో వైద్యశిబిరాలు ఏర్పాటు చేసినప్పుడు ఆ శిబిరాలను వినియోగించుకోవాలన్నారు. చెంచు గిరిజనులు జ్వరాలు వస్తేనే ప్రభుత్వ సమీప ప్రభుత్వ వైద్యశాలలకు వెళ్లి వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. వైద్యశిబిరంలో హెల్త్ అసిసెంట్లు సత్యంరెడ్డి, శాంతమ్మ, నిర్మల, జయమణి, వైద్యసిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

బనగానపల్లెలో ప్రారంభమైన కోడె పీర్ల వేడుకలు

బనగానపల్లె, జూలై 19, ప్రభాతవార్త: పట్టణంలో ప్రతి ఏటా మొహర్రం పండుగ ముగిసిన వెంటనే జరిగే కోడె పీర్ల ఉత్సవాలు శుక్రవారం రాత్రి ప్రారంభమయ్యాయి. ఈ ఉత్సవాలకు పట్టణంలోని తెల్‌బాషా కుటుంబం శ్రీకారం చుట్టారు. వివరాల్లోకి వెళితే స్థానిక ముత్తుమియా వీధిలోని గత 120 ఏళ్లుగా అబ్దుల్ రజాక్(తెల్‌బాషా) స్వగృహం నందు నాటి బనగానపల్లె నవాబుల కాలం 1904 నుండి కోడె పీర్ల వేడుకలను జరపడం ఆనవాయితీగా వస్తుంది. మొహర్రం పదవ రోజున షహదత్ ముగిసిన మూడవ రోజున సహజాదే ఖాసీం పీర్లను కూర్చోబెట్టి 120 ఏళ్లుగా ఈ వేడుకలను నిర్వహిస్తున్నారు. అప్పటి నుంచి నేటి వరకు తెల్‌బాషా కుటుంబీకులు ఈ సాంప్రదాయాన్ని కొనసాగిస్తూ వస్తున్నారు. ఈ పీర్లతోపాటు పట్టణంలోని 60 ప్రాంతాల్లో ముస్లింలతోపాటు హిందువులు కూడా పీర్ల చావిడుల్లో షహజాదే ఖాసీం పీర్లను ఇమాం ఖాసీం, అలీ అక్బర్ పీర్లను కూర్చోబెట్టి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తారు. మొహర్రం ముగిసిన 8వ రోజున పీర్ల చావిడిలోని పీర్లను ముత్తుమియా వీధిలోని తెల్‌బాషా ఇంటి వద్ద ఉన్నా షహజాదే ఖాసీం పీర్ల వద్దకు సరిగెసుగా వచ్చి అక్కడ ఏర్పాటుచేసిన గుండం చుట్టు ప్రదక్షిణలు చేసి తిరిగి తమ చావిడిల వద్దకు వెళ్లి పీర్లను నిమజ్జనం చేయడంతో ఈ వేడుకలు ముగుస్తాయి. ఎనిమిది రోజులపాటు పూజలందుకున్న పట్టణంలోని పీర్లన్ని ముత్తుమియా వీధిలోని షహజాదే ఖాసీం పీర్లను దర్శించుకుని నిమజ్జనమవుతాయి. చివరిగా మల్లిస్ కార్యక్రమాలు పూర్తిచేసి షహజాదే ఖాసీం పీర్లను తీసుకుని చావిడి ఎదురుగా ఏర్పాటు చేసిన రెండు అతిపెద్ద అగ్ని గుండాల్లో నిప్పుల మీదుగా మూడు సార్లు ప్రదక్షిణలు చేస్తారు. తరువాత హసన్, హుస్సేన్, ఇమాం హుస్సేన్ అంటూ ఊరేగింపుగా ఆస్థానం నవాబు కోటకు వెళ్లి అక ్కడి పీర్లను కలిసి తిరిగి తమ స్వస్థలం చేరుకుని పీర్లను చల్లదనం చేయడంతో వేడుకలు ముగుస్తాయి.

ఉచిత ఆయుర్వేద మెడికల్ క్యాంపును సద్వినియోగం చేసుకోండి

ఆదోనిటౌన్, జూలై19, ప్రభాతవార్త: ఈనెల 21వ తేదీన ఆదివారం రోజున శ్రీనివాస ఆయుర్వేదిక్ నిలయంలో ఉచిత మెడికల్ క్యాంపును నిర్వహిస్తున్నట్లు వైద్యాధికారిణి ప్రత్యూష తెలిపారు. ఈ అవకాశాన్ని ఆదోని నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మొదటగా వచ్చిన వంద మందికి మాత్రమే ఈ సదావకాశం ఉంటుందన్నారు. కేరళ వైద్యంకు సంబంధించి ఆయుర్వేద చికిత్స చేయడంలో మేము సిద్ధహస్తులమని, కీళ్ల నొప్పులు, సయాటికా, డిస్క్ సమస్యలు, పక్షవాతం, ఫిట్స్, సోరియాసిస్, ల్యూకోడర్మా(బొల్లి), చర్మ రోగాలు, థైరాయిడ్ సమస్యలు, సైనసైటిస్, ఒబెసిటీ స్త్రీల సమస్యలు, సంతాన సమస్యలు, వెంట్రుకలు, మొటిమల సమస్యలు, కాలేయ సంబంధిత వ్యాధ

మండలంలో ఎస్ఎస్ ట్యాంకులు నిర్మించాలి : ఎమ్మెల్యే విరుపాక్షి

ఆలూరు,జూలై 19,ప్రభాతవార్త : నియోజకవర్గంలో తాగునీటి సమస్య వేధిస్తుందని తాగునీటి సమస్య పరిష్కారానికి మండలంలో ఎస్ఎస్ ట్యాంకులు నిర్మించాలని కర్నూలు జిల్లా పరిషత్ సమావేశంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ రంజిత్ భాషను కోరినట్లు ఆలూరు నియోజకవర్గ ఎమ్మెలే ్య విరుపాక్షి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలూరు పట్టణంలో 18రోజులకు ఒకసారి తాగునీరు సరఫరా అవుతుండడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నార న్నారు. సంబంధిత ఆర్డబ్ల్యుఎస్,పంచాయతీ అధికారులు ఈ విషయంలో జాప్యం వహిస్తున్నట్లు స్పష్టమవుతుందన్నారు. జిల్లా అధికారులు మాత్రం స్థానిక అధికారుల నిర్లక్ష్యమే కారణమని చెబుతున్నారని ఆయన అన్నారు. నీటి సరఫరాలో ఆర్డబ్ల్యుఎస్ అధికారులు,సర్పంచ్,వాటర్మ్యాన్ల మధ్య సరైన ప్రణాళిక లేకపోవడం వల్ల ఈ సమస్య ఏర్పడిందని త్వరలోనే గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులు,గ్రామ పంచాయతీ కార్యదర్శులు వాటర్మ్యాన్లతో సమీక్ష సమావేశం నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.

కష్టపడితే ఏ రంగంలోనైనా మంచి ఫలితాలు సాధించవచ్చు -ఎంపీ బస్తిపాటి నాగరాజు

కర్నూలు విద్య, జూలై 19, ప్రభాతవార్తః కష్టపడితే ఏ రంగంలోనైనా మంచి ఫలితాలు సాధించవచ్చని ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు. నగరంలోని కెవిఆర్ ప్రభుత్వ బాలికల కళాశాల మరియు టౌన్ మోడల్ ప్రభుత్వ కళాశాలలో నిర్వహించిన ఉచిత నోటుబుక్కులు, బ్యాగుల పంపిణి కార్యక్రమంలో పాల్గొన ్న ఆయన బుక్కులు, బ్యాగులు అందజేశారు.ఈసందర్భంగా విద్యార్థ్ధులనుద్దేశించి ఎంపీ మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలల్లో చదువుకున్న తాను కష్టపడి ఎంపీని అయ్యానని మీరు కూడ లక్ష్యాన్ని ఎంచుకొని వాటిని సాధించేందుకు శ్రమించాలన్నారు. బాగ చదువుకొని జన్మనిచ్చిన తల్లిదండ్రులకు, చదువు చెప్పిన గురువులకు మంచిపేరు తీసుకురావాలన్నారు. ఈకార్యక్రమంలో కెవిఆర్ టౌన్ మోడల్ కళాశాల ప్రిన్సిపాల్ లాలెప్ప, సుంకన్నతో పాటు లెక్చరర్లు పాల్గొన్నారు.

వర్షాలు కురిసే వేళ....

-విద్యార్థులు ప్రమాదాలకు గురికాకుండా చూడండి

-ప్రమాదాలకు బాధ్యులు హెచ్ఎం, ఉపాధ్యాయులు-జిల్లా విద్యాశాఖాధికారి

ంనంద్యాల విద్య, జూలై 19, ప్రభాతవార్తః జిల్లాలో అన్ని యాజమాన్య ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు వర్షాలు ఎక్కువగా కురుస్తున్నందున మరియు తుఫానుల కారణంగా జిల్లా కలెక్టరు రాజకుమారి ఆదేశానుసారం విద్యార్థులు ప్రమాదాలకు గురికాకుండా తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారి కొండా సుధాకర్రెడ్డి శుక్రవారం తెలిపారు. అందుకు ప్రతి పాఠశాలలో సూచనలు పాటించాలని ఆదేశించారు. పాఠశాల తరగతి పై కప్పు లేకేజి ఉన్నా లేక బూజుగా ఉండి పడిపోయే పరిస్థితిలో ఉన్న అట్టి గదులలో విద్యార్థులకు కూర్చొబెట్ట కూడదన్నారు. తరగతి గదులు సరిపోనియేడల కంబైన్డ్ చేసి ఒకే తరగతిలో కూర్చొబెట్టుకోవాలని సూచించారు. చెట్ల కింద, వరండాలలో కూర్చొబెట్టకూడదు, ఏవైనా అవాంఛనీయ సంఘటనలు జరిగినచో ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు బాధ్యత వహించాల్సి ఉంటు ందన్నారు. తరగతి గదిలో స్విచ్బోర్డుల వద్ద కానీ, ఐఎఫ్పిల వద్ద గానీ స్విచ్లు లూజుగా ఉన్న వైర్లు వ్రేలాడుతున్నా వాటిని వెంటనే రిపేరి చేయించాలని ఆదేశించారు. విద్యార్థులను విద్యుత్ సంబంధిత వైర్లు, స్విచ్ బోర్డుల వద్దకు వెల్లనివ్వకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. విద్యార్థులను విద్యుత్ స్థంభాల వద్దకు వెల్లవద్దనే సూచనలు ఇవ్వండి. విద్యార్థులను నీటి కుంటలు, చెరువులు, వాగులు, వంకల వద్దకు వెళ్ళవద్దని చెప్పండి. పాఠశాలలో ఏవైన గుంతలు ఉంటే వాటిని మూసివేసేందుకు చర్యలు తీసుకోండి. పాఠశాలలోని అందరు ఉపాధ్యాయులు కూడ పిల్లల విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టరు ఆదేశాలు ప్రతిఒక్కరు పాటించాలని జిల్లా విద్యాశాఖాధికారి సూచించారు.

వార్త ప్రభావం..!

:- జగనన్న ప్రాణవ్యాయువు బోర్డు తొలగింపు

ఆదోని,జూలై 19,ప్రభాతవార్త : రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడి నెలలు గడుస్తున్నా ఆదోని ప్రభుత్వ ఆసుపత్రిలో జగనన్న ప్రాణవాయువు బోర్డు దర్శనమిస్తుండడంతో శుక్రవారం వార్త దినపత్రికలో 'ప్రభుత్వ ఆసుపత్రిలో జగనన్న ప్రాణవాయువే..?' అనే శీర్షిక ప్రమరితమైంది. వార్తపత్రికలో ప్రమరితమైన శీర్షికను చూసిన అధికారులు వెంటనే అప్రమత్తమై జగనన్న ప్రాణవాయువు బోర్డును తొలగించడం జరిగింది.

విద్యుత్ వినియోగదారులు తప్పని సరిగా భద్రతా సూచనలు పాటించాలి

నందికొట్కూర్,జూలై 19,ప్రభాతవార్త: విద్యుత్ వినియోదరులు తప్పని సరిగా పాటించాల్సిన భద్రతా సూచనలు పాటించాలని విద్యుత్ డి.ఇ. బి.శ్రీనువాసులు తెలిపారు. శుక్రవారం స్తానిక కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ఆదేశాల మేరకు సిబ్బందికి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు వినియోగదారులు అంతర్గత వైరింగ్ ఉపయోగించే విద్యుత్ వైర్లు, స్విచ్లు హోల్డర్లు మరియు పరికరాలు నాణ్యత(ఐఎస్ఐ) కలిగిన వాటిని మాత్రమే వాడాలని, వినియోగదారులు ఇంటిలోని స్విచ్ బోర్డులను భద్రతా ప్రమాణాలు పాటిస్తూ తగినంత ఎత్తులో ఉండడేలా చూడాలని, ప్రతి ఒక్కరు ఇంటిలో తప్పని సరిగా ఎర్తింపైపు ద్వారా ఎర్థింగ్ ఏర్పాటు చేసుకోవాలని, నిర్మాణాలు జరుగునప్పుడు దగ్గరలో విద్యుత్ లైన్లు, విద్యుత్ స్థంభాలు ఉంటే విద్యుత్శాఖ సిబ్బందికి తెలియచేసి విద్యుత్ ప్రామాణిక నిభంధనల ప్రకారం తగిన దూరం పాటించి ఇళ్ళుకాని ఇతర నిర్మాణాలు చేపట్టాలలని తెలిపారు. తడి చేతులతో, తడి కాళ్ళతో స్విచ్లు వేయరాదని వీటన్నిటిపై సిబ్బంది వినియోగారులను అప్రమత్తం చేయాల్సిన అవసరం ఉందని ఏ.ఇ.లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎ.ఇ.లు రాములునాయక్, క్రాంతికుమార్, రామాచారి, సిబ్బంది పాల్గొన్నారు.

నంద్యాల నియోజకవర్గ అభివృద్ధే మనందరి లక్ష్యం

-పారదర్శకంగా పనిచేసి ప్రజల సమస్యలు పరిష్కరిద్దాం

-టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్

నంద్యాల, జూలై 19, ప్రభాతవార్త ప్రతినిధిః నంద్యాల నియోజకవర్గ అభివృద్ధే మనందరి లక్ష్యమని నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పిలుపునిచ్చారు. శుక్రవారం 17వ వార్డు విశ్వనగర్లో పర్యటించి మాట్లాడుతూ నంద్యాల నియోజకవర్గంలో అభివృద్ధే లక్ష్యంగా అందరు కలిసి కట్టుగా పనిచేయాలన్నారు. విశ్వనగర్లో వాటర్ సమస్య, డ్రైనేజి సమస్య, రోడ్డు సమస్య వారి దృష్టికి రావడంతో వెంటనే సంబంధిత అధికారులకు ఫోన్ చేసి వాటిని త్వరగా పరిష్కరించాలన్నారు. శ్రీరామ్ టాకీస్ సందులో బ్రిడ్జి నిర్మించాలని ప్రజలు కోరగా ఆ విషయం సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువస్తానని హామి ఇచ్చారు. అలాగే ప్రజలకు ఏ సమస్య వచ్చినా తనను నేరుగా వచ్చి కార్యాలయం నందు కలువచ్చన్నారు. అనంతరం విశ్వనగర్ టిడిపి ముఖ్య నాయకులతో విశ్వనగర్ అభివృద్ధిపై చర్చించారు. ఈకార్యక్రమంలో 17వ వార్డు ఇంచార్జీ రామ మద్దయ్య, మాజీ కౌన్సిలర్ వాకా శివశంకర్ యదవ్, చాంద్ రెబల్, ఖాజా వుశేన్, శ్రీను, హుస్సేన్, కృష్ణ, సాయి, కిషోర్, రవి, ప్రభాస్ రాజు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మున్సపల్ చైర్మన్ చాంబరు చూడండి....బాబోయ్

ఖర్చు 20లక్షలటా? ఏడాదిలోపే పగుళ్లు

నాసిరకము కట్టిన కాంట్రాక్టరుకే మరిన్ని పనులటా?

నంద్యాల, జూలై 19,ప్రభాతవార్తప్రతినిధి : మున్సు పాల్టిలో చాలా వరకు నాసిరకము పనులు చేస్తున్నరనే అరోపనులు చాలా బలంగా వినిపిస్తున్నాయి.నంద్యాల మున్సు పాల్టి రాష్ట్రంలో చాలా ప్రాఖ్యాతి గాంచిందోయ్ దేనిలో అంటే అంటారా చెడ్డపేరులోఅనే వాదనలు వినిపిస్తున్నాయి.ఈ విషయాన్ని మున్సు పాల్టికి చెందిన మేదావులే అంటున్నారు. నాణ్యత లేకుండా నిగర్మణాలు చేపడుతున్న కాంట్రాక్టర్లకు పనులు అప్పగిస్తున్నారనే అరోపనలు బలంగా వినిస్తున్నాయి.దానికి చక్కటి ఉదాహరణే చైరన్ పర్సన్ చాంబరే అని అంటున్నారు. కట్టిన ఏడాదిలోపే పగుల్లు చీలి వెక్కిరిస్తుందని అంటున్నారు. నాణ్యత లేకుండా నిర్మాణలు చేపడుతున్న కాంట్రాక్టర్లకు పనులు అప్పగిస్తుండటముతో చేసిన పనులకు కోట్ల రూపాయలతో అబివృద్ధి పనులు చేసిన కాంట్రాక్టరుబిల్లులు అలశ్యము అవుతున్నా కాంట్రాక్టరు మౌనముగా ఎందుకు మౌనముగా ఉన్నారో ఉన్నారో ఇట్లే అర్థము అవుతోంది. టతెందరు దక్కించుకున్న కాంట్రాక్టర్లు 50శాతము నాన్యత లేని పనులు చేయడము వల్ల బిల్లులు అలశ్ యం వచ్చినా గిట్టుబాటు అవుతున్నట్లు తెలుస్తోంది. నంద్యాల పట్టణంలో ఎక ంకడ అబివృద్ధి పనులు జరిగినా క్యాలిటి కంట్రోల్ బోర్డు అదికారులు తనికీలు చేసిన డాఖనాలు మచ్చుకైనా కనిపించవనే అరోపనులు ఉన్నాయి.ఈ నేపద్యములో నంద్యాల మున్సు పాల్టిలో గతంలో పని చేసిన మున్సు పల కమీషనరు బదలీ కావడము జరిగింది.అయన స్థానములో వేరోకరు వచ్చారు. అంతకు ముందుకు మున్సు పల్ చైర్మన్ చాంబరు అదునీకరించాలని టెండరు పూర్తి అయ్యాయి,కాని అదికారుల నిర్లక్ష్యం వల్ల పనులు మొదలు కావడములో అలశ్యము అయింది.తర్వాత యుద్ద ప్రాతిపదికన పూర్తి చేయాలని చెప్పడముతో స్వామి భక్తి ప్రదర్శించారు. కాని చైర్మన్ చాంబరుకు బదులుగా కమీషనరు చాంబ్ అదునీకరించారని నాడు పత్రికలు పతాక శీర్శికలో ప్రచురించాయి.దీనితో హుటాహుటిని చాంబరు పనులు వేగవంతము చేశారని సమాచారము.అదికారులు ఎంత వేగంగానే అంతా వేగంగానే పనులు చేశారో అంత వేగంగా పగుళ్లు చీలిందని అరోపనులువినిపిస్తున్నాయి. పరిస్థితి ఎలా ఉందంటే చాంవబరు బవయట నిలబడిన లోపల ఉన్న చైర్మన్ కనిపిస్తారు.అంటే గోడులు ఎంత పగుల్లు ఇచ్చాయిఎంత నాన్యతగా కట్టారో తెలుస్తోంది,పై పెచ్చు అ కాంట్రాక్టరు అంటే అదికారులకు ఎందుకో అంతాప్రేమమరో వైపు తిరుపతి దేవస్తాణము అద్వర్యంలో నూతనేంగా నేఇర్మిస్తున్న టిటిడి కళ్యాన మండవము సైతమ ఉ అదే కాంట్రాక్టరు నిర్మిస్తున్నారనే అరోపనులు వినిపిస్తున్నాయి. కల్యాణ మండవము ఒక వేల అదే కాంట్రాక్టరు నిర్మిస్తే పెళ్లిళ్లు శుభ కార్యాలు జరిగే సమయంలో జరగరానిది జరిగితే పరిస్తితి ఎలా ఉంటుందో మీ ఊహించుకోవచ్చు అలాగే మున్సు పల కార్యాయలం పాత కౌల్కిసల్ కార్యాలం 40లక్షలు ఖర్చు పెట్టి అదునీకరిస్తున్న తెలిసింది. నూతనంగా కట్టిన అంతా ఖర్చు కాదనే వాదనలు ఉన్నాయిఅలాగే వైయస్ఆర్ నగరులో రూ కోటితో పనులు చేస్తున్నారనే తెలిసింది.అందుకు నంద్యాల మున్సు పాల్టి నాసిరకము చేసే వారికే కాంట్రాక్టరు పనుల అప్పగిస్తున్నారనే ఘన్గ చెప్పుకుంటున్నారనే తెలిసోత్ంది.

వాసంతి సంఘటన వెనక ఎంతటి పెద్దల హస్తం ఉన్నా వదిలిపెట్టం

పగిడ్యాల, జూలై 19, ప్రభాతవార్త : వాసంతి సంఘటన వెనక ఎంతటి పెద్దల హస్తం ఉన్నా వదిలిపెట్టే ప్రశక్తిలేదనీ దోసులను కఠినంగా శిక్షించాలనీ సిఎం నారా చంద్రబాబు నాయుడు దేశాలున్నాయనీ ఎపి న్యాయ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూఖ్ అన్నారు. నంద్యాల జిల్లా పగిడ్యాల మండలం కొత్త ముచ్చుమర్రి పరిధిలోని కొత్త ఎల్లాల గ్రామానికి చెందిన వాసంతి తల్లిదండ్రులు సంగెం మద్దిలేటి, సంగెం సుజాతను జోరుగా వర్షం పడుతున్నా శుక్రవారం పరమార్శించారు. మంత్రి ఎన్ఎండి ఫరూఖ్ మంత్రి బిసి. జనార్థనరెడ్డి, ఎంపి డాక్టర్ బైరెడ్డి శబరిని చూడగానే వాసంతి తల్లి కన్నీటి పర్యంతంకావడంతో వారు ఓదార్చారు. ప్రభుత్వం మీకు అండగావుంటుంది. మీకు చేయవలసిన అన్ని సహాయసహకారాలు అందిస్తామన్నారు. ఈసందర్భగా మంత్రి ఫరూఖ్ మాట్లాడుతూ 7వతేదీ చిన్న అమా మ్మయివాసంతిని లైంగికంగా ముగ్గురు మైనర్ బాలురు దాడిచేసి హత్యచేసి శవం ఆచూకిలేకుండా చేయడందుర్మార్గ చర్య అన్నారు. ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకం కాలువ, సమీపంలో ఉన్న కృష్ణానదిలో శవం వేయడం వల్ల ఎంత గాలింపు చర్యల చేపట్టినా శవం ఆచూకిలేదన్నారు. గతంలో ఈ ప్రాంతంలో చాలా సంఘటనలు జరిగాయి ఇది అందులో ఒకటి అన్నారు. వాసంతి బాడీ దొరికేవరకు ఉండాలనీ అనుకున్నాము అయితే సిఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలమేరకు మంత్రి బిసి.జానార్థనరెడ్డి, నేను ఎంపి డాక్టర్ బైరెడ్డి శబరి, ఎంఎల్ఏ జయసూర్య బాదిత కుటుంబాన్ని పరమార్శించేందుకు వచ్చామన్నారు. ఇద్దరు బిడ్డలు ఉన్నారనీ ఈ అమ్మాయి కన్నా చిన్న చిన్న అమ్మాయని అత్యాచారం చేయడం దుర్మార్గమనీ వారు కూడా మైనర్లు అన్నారు. దీనివెనకాల వారి కుటుంబసభ్యులున్నారనీ వారిని గట్టిగా అడుగుతేగానీ బయటకు రాదన్నారు.పిల్లలు ఏమి చేశారో మనకు తెలియదనీ కొత్తగా జిల్లా ఎస్పీ అదిరాజ్ సింగ్ రాణా వచ్చారుదీని వెనకాల ఎవరు ఉన్నారు ఎంతటివాడైనా సరేఎవ్వడైనా సరే వారిని వదిలిపెట్టే ప్రశక్తిలేదనీ ఎస్పీబాధ్యత తీసుకుంటారనీ దోషులను కఠినంగా శిక్షించాలనీ సిఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలున్నాయి.తూచా తప్పకుండా ఎస్పీ దోషులను బయటపెట్టిశిక్షపడేలా బాధ్యలు తీసుకుంటారన్నారు.చిన్నపిల్లను చదివించేబాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందన్నారు.బాధితల ఇల్లు మరమ్మత్తులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలనీ జిల్లా కలెక్టర్కు ఆదేశాలు ఇచ్చామన్నారు. కుటుంబపోషణకు ప్రభుత్వం చూసుకుంటుందనీ న్యాయ శాఖమంత్రి ఎన్ఎండి ఫరూఖ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజకుమారి, జిల్లా ఎస్పీ ఆదిరాజ్ సింగ్ రాణా, ఎంపి డాక్టర్ బైరెడ్డి శబరి, ఎంఎల్ఏ జయసూర్య, మాజీ ఎంఎల్ఏ బైరెడ్డి రాజశేఖరెడ్డి, డిఎస్పీ శ్రీనివాసరావు, ఆర్డిఓ దాసు,సిడిపిఓ కోటేశ్వరమ్మ, అడిషినల్ సిడిపిఓ మంగవళ్లి, నందికొట్కూరు టౌవున్ సిఐ ప్రకాష్, రూరల్ సిఐ బిఆర్ కష్ణయ్య, ముచ్చుమర్రి ఎస్ఐ గంగయ్య, బ్రాహ్మణకొట్కూరు ఎస్ఐ నాగార్జున, ప్రత్యేక పోలీస్ బృందం, మండలస్థాయి అన్నిశాఖల అధికారులు పాల్గొన్నారు.

అంకాళమ్మ అమ్మవారికి బోనం సమర్పణ

శ్రీశైలంప్రాజెక్టు,జులై19,ప్రభాతవార్త : మూల నక్షత్రం సందర్భంగా లోక కల్యాణం కోసం శు క్రవారంనాడు శ్రీశైల మహక్షేత్ర గ్రామదేవత అయిన శ్రీఅంకాళమ్మ వారికి దేవస్థానం తరుపున బోనం సమర్పిచబడింది.ఈ సందర్భంగా అంకాళమ్మవారికి విశేషంగా పూజాదికాలు సమర్పించబడ్డాయి.ఈ ఉదయం ఆలయ మహద్వారం నుంచి స్వామివారి ప్రధానార్చకులు హెచ్.వీరయ్య స్వామి,అమ్మవారి ఆలయప్రధానార్చకులు ఎం.ఉమానాగేశ్వరశాస్త్రి,ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి ఎం.హరి దాసు,పలువురు అర ్చకస్వాములు,వేదపండింతులు సంప్రదాయబద్దంగా నూతన పట్టు వస్త్రాలు, పసుపు, కుంకుమలు,గాజులు,ఫలపుష్పాలు,నివేదన మొదలైనవాటితో అంకాళమ్మ అమ్మవారి ఆలయం వద్దకు చేరుకున్నారు.తరువాత అంకాళమ్మ అమ్మవారికి విశేషంగా పూజాదికాలు జరిపి బోనాని ్న సమర్పించారు.ఈ కార్యక్రమానికి ముందుగా సకాలంలో వర్షాలు కురిసి పంటలు బాగా పండి రాష్ట్రం,దేశం,సుబిక్షంగా ఉండాలని,అతివృష్టి,అనావృష్టి,నివారించబడాలని, అగ్నిప్రమాదాలు,వాహనప్ర మాదాలు, మొదలైనవి నిరోదించబడాలని,రోగకారక పరిస్థితులు రాకుండా ఉండాలని,జనులందరికి ఆయురారోగ్యాలు చేకూరాలని,జనులందరికి సుఖసంతోషాలు కలిగాలని,అందరికి ఆయురారోగ్యాలు చేకూరాలని ఈ సంకల్పములో చెప్పబడింది.తరువాత అంకాళమ్మ అమ్మవారికి విశేషపూజాదికాలతో బోనం సమర్పించబడింది.

శ్రీ చౌడేశ్వరిదేవికి వైభవంగా పల్లకి సేవ

బనగానపల్లెరూరల్, జూలై 19, ప్రభాతవార్త: బనగానపల్లె మండలంలోని నందవరం గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయం నందు శుక్రవారం సందర్భంగా అమ్మవారికి శాస్రోక్తంగా మరియు వైభవోపేతంగా పల్లకిసేవను నిర్వహించారు. వేకువజామునే అమ్మవారికి కుంకుమార్చన, అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సాయంకాలం అమ్మవారి ఉత్సవమూర్తిని అందంగా అలంకరించి పల్లకి నందు కూర్చుండజేసి ప్రత్యేక పూజల అనంతరం ఆలయ ప్రాంగణంలో వైభవంగా పల్లకి సేవను నిర్వహించారు. తదనంతరం అక్కడికి వచ్చిన భక్తులకు ఆలయ అర్చకులు అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, భక్తులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీస్వామిఅమ్మవార్లకు ఊయలసేవ

శ్రీశైలంప్రాజెక్టు,జూలై19,ప్రభాతవార్త : లోక కల్యాణం కోసం దేవస్థానం శుక్రవారంనాడు శ్రీస్వామిఅమ్మవార్లకు దేవస్థానం ఊయల సేవ వైభవంగా నిర్వహించడం జరిగింది.ప్రతి శుక్రవారం రోజు మరియు పౌర్ణమి,మూలా నక్షత్రం రోజులలో ఈ ఊయలసేవ జరిపించబడుతోంది.ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా లోకకలా ్యాణాన్నికాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠించారు.తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహగణపతిపూజ జరిపించబడింది. అనంతరం ఊయలలో వేంచేబు చేయించిన శ్రీస్వామిఅమ్మవార్లకు శాస్రోక్తంగా షోడపచార పూజ జరిపించబడింది.తరువాత చివరగా ఊయలసేవ నిర్వహించబడింది.ఊయలసేవను పురస్కరించుకోని శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషంగా పుష్పలంకరణ,పుష్పార్చనలు జరిపించబడ్డాయి.

భక్తుల సందర్శనార్థం తలనీలాలు ప్రదర్శన

చాగలమర్రి, జూలై 19, ప్రభాతవార్త: స్థానిక జామియా మసీదు పక్కనే ఉన ్న అథారే షరీఫ్ నందు భద్రపరిచిన ఇస్లాం మతప్రవక్త హజరత్ మహమ్మద్ రసూల్ అల్లా వారి తలనీలాలను శుక్రవారం భక్తుల సందర్శనార్థం ప్రదర్శించారు. ఈ తలనీలాలను భక్తులు సందర్శించి ప్రత్యేక ఫాతేహాలు నిర్వహించారు. నిర్వాహకులు సయ్యద్ లాల్మియా షాఖాద్రి ఈ తలనీలాలను ప్రదర్శించారు. మొహర్రం నెలలో కర్బలా మైదానంలో జరిగిన యుద్ధంలో వారి మనువళ్లు శత్రువులచే వీరమరణం పొందారు. వారిని స్మరించే ఉద్దేశ్యంతోనే పది రోజులపాటు మొహర్రం వేడుకల ముగింపు సందర్భంగా ప్రవక్తను కూడా స్మరిస్తూ అథారే షరీఫ్ నందు ప్రత్యేక ఫాతేహాలు నిర్వహించి తలనీలాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు ఖాజీ, కమ్మూద్దీన్, గౌస్ వారి కుటుంబ సభ్యులు ఖాజా రసూల్ తదితరులు పాల్గొన్నారు.

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు - సీఐ గంటా సుబ్బారావు

బనగానపల్లె, జూలై 19, ప్రభాతవార్త: మండలంలోని రౌడీషీటర్లకు సీఐ గంటా సుబ్బారావు అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడినా, ఘర్షణలు, ఇతర చట్ట వ్యతిరేక కార్యకలాపాల్లో పాత్ర ఉందని తెలిసినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. శుక్రవారం స్థానిక పోలీస్స్టేషన్లో పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రౌడీషీటర్లకు సీఐ కౌన్సిలింగ్ ఇచ్చారు. తెలిసి తెలియక చేసిన తప్పులను మరోమారు పునరావృతం కాకుండా నడుచుకోవాలని హెచ్చరించారు. పొరపాటున ఏదైనా చట్టవ ్యతిరేక కార్యక్రమాల్లో పాల్గొన్నారని తెలిసినా, పాత్ర ఉందని తెలిసినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

ప్రభుత్వ నిబంధనలు గాలికి..

:- బార్లను తలపిస్తున్న కూల్డ్రింక్ షాపులు

ఆదోని,జూలై 19,ప్రభాతవార్త : గతంలో వైసిపి అధికారంలోకి రాకముందు మద్యం దుకాణాలను తెలుగుదేశం ప్రభుత్వం 2014లో టెండర్లు నిర్వహించి టెండర్ వచ్చిన వారి ద్వారా మద్యం విక్రయాలను కొనసాగించేవారు. 2019లో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మద్యపాన నిషేదం చేయాలనే ఉద్దేశ్యంతో వైన్షాపు టెండర్లను ఎత్తివేసి ప్రభుత్వమే మద్యం దుకాణాలను నిర్వహించాలనే ఉద్దేశ్యంతో మద్యం దుకాణాలను ప్రభుత్వమే అమ్మకాలు చేపట్టింది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం 100మీటర్ల వరకు కూల్డ్రింక్ షాపులు,వేరుశనగ విత్తనాలు వంటి తినుబండారాలు షాపులను నిర్వహించకూడదని నిబంధనలు ఉన్నట్లు సమాచారం. అయితే ఇటీవల కాలంలో మాత్రం ఈ నిబంధనలు అన్నింటిని గాలికి వదిలేశారు. మద్యం దుకాణం పక్కనే కూల్డ్రింక్ షాపులు ఏర్పాటు చేసుకుని బార్లను తలపించే విధంగా కూల్డ్రింక్ దుకాణంలో మద్యం సేవించేందుకు మందుబాబులకు అవకాశం కల్పించి మందుబాబులను ఆకర్షితులుగా చేసుకుని వారి వ్యాపారాన్ని మూడు పువ్వులు..ఆరు కాయలుగా..కొనసాగిస్తున్నారు. అంతేకాకుండ మద్యం సేవించేందుకు కూడా కొన్ని షాపులను ఏర్పాటు చేసి పలుచోట్ల ప్రైవేటు వ్యక్తులు మద్యం దుకాణం పక్కనే కర్ణాటక మద్యంను కూడా విక్రయిస్తూ మద్యం వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మద్యం దుకాణాలను పర్యవేక్షించాల్సిన పోలీసు అధికారులు మాత్రం నిబంధనలు గాలికి వదిలేసి మామూళ్ల మత్తులో తూగుతున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నా ్నాయి. నిబంధనలను గాలికి వదిలేసి మద్యం దుకాణాలు పర్యవేక్షణలో చూసిచూడనట్లుగా వ్యవహరిస్తున్నారని పలువురు చర్చించుకుంటున్నారు. మద్యం షాపు పక్కన కూల్ డ్రింక్ షాపులు ఏర్పాటు చేసిన వారిపై పోలీసు అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని,ప్రతిరోజు మద ్యం దుకాణాన్ని పర్యవేక్షించేందుకు ప్రతిరోజు మద్యాహ్నం వస్తూవెళుతూ ఉంటారు కానీ ఆ పక్కనే ఉన్న కూల్డ్రింక్ షాపులు పోలీసులకు ఎందుకు కనిపించడం లేదని లేదా చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారా..అని పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఏదిఏమైనా ఆదోని పట్టణంలో మద్యం దుకాణం పక్కనే పలుచోట్ల మందుబాబులు మందు సేవించేందుకు ప్రత్యేక దుకాణాలను ఏర్పాటు చేసి వ్యాపారం కొనసాగిస్తున్నారనే ఆరోపణ బహిరంగంగా వినిపిస్తుంది. ప్రభుత్వ నిబంధనలకు విరుద్దంగా బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించడం వల్ల దుకాణం పక్కన ఉన్న కుటుంబ సభ్యులు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని మద్యం దుకాణం పక్కనున్న కుటుంబాల సభ్యులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ చూపి చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

అంతర్జాతీయ స్థాయిలో ఎంపికైన 20 మంది బెస్ట్ కరాటే కోచెస్

బనగానపల్లెరూరల్, జూలై 19, ప్రభాతవార్త: ఆల్ ఇండియా షిటోరియో కరాటే యూనియన్ ఆధ్వర్యంలో ఇండియా నుంచి 20 మంది బెస్ట్ కరాటే కోచ్లను ఎంపిక చేయడం జరిగింది. ఇందులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి జెన్ స్పోర్ట్స్ అండ్ ఆర్ట్స్ అకాడమీ బనగానపల్లె కోచ్ సెన్సాయ్ డి.కళ్యాణ్బాబుతోపాటు సెన్సాయ్ సాధిక్ మాస్టర్లను ఎంపిక చేయడం జరిగింది. ఈ మేరకు ఏపీఎస్కేఫ్ షిటోరియో కరాటే ఫెదరేషన్ సింగపూర్లో జరిగిన టెక్నికల్ సెమినార్ జూలై 11 నుండి 15వ తేది వరకు నిర్వహించారు. ఈ సెమినార్లో డి.కళ్యాణ్బాబు, సాధిక్ మాస్టర్లు పాల్గొన్నారు. అలాగే అక్కడికి వచ్చిన జపనీస్ మాస్టర్లు సెన్సాయ్ సకామోటో, సెన్సాయ్ వాంగ్, సెన్సాయ్ వై.ఇటోలతో శిక్షణ పొందారు. ఇందులో భాగంగానే ఇండియాతోపాటు జపాన్, సింగపూర్, మలేషియా, హాంగ్కాంగ్, ఫిలీప్పీన్స్, శ్రీలంక, ఇండోనేషియా, ఆస్ట్రేలియా, దుబాయ్, వియత్నంల నుంచి ఏపీఎస్కేఫ్ టెక్నికల్ సెమినార్కు హాజరుకావడం జరిగిందన్నారు. అ